




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక








సంపుటి: 5 సంచిక: 110, పేజీలు - 08

గురువారం, సెప్టెంబర్ 25, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# ప్రభుత్వ భూమిలో పావని పాపాలు

## కబ్జా చేసి హైరైజ్ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్న వైనం

- ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు అప్పగించిన తహసిల్దార్, ఆర్డీవో.?
- ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవిన్యూ అధికారులే భక్షిస్తున్నారా.? - హైడ్రా బడా నిర్మాణా సంస్థలకు హై డ్రామాగా మారిందా.?





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూమి అంటే ప్రతి ఒక్కరికి చులకనగా మారింది. ప్రభుత్వ పాలన సరిగ్గా లేక ప్రభుత్వం భూములను కాపాడుకోవడంలో పూర్తిగా విఫలం చెందింది. గత కేసిఆర్ ప్రభుత్వ హయాములో ప్రభుత్వ భూములను పూర్తిగా దిగమింగారన్న ఆరోపణలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఎకరాల కెకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా మార్చి కోట్లు కొల్లగొట్టారు. ఇందులో కార్యకర్త నుండి మంత్రి దాకా ఉన్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పాల్పడిన వారి ఆట కట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హైడ్రా ను తెర మీదికి తెచ్చింది. కానీ హైడ్రా ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని బడా నాయకులకు కొమ్ముకాస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ చెరువులను ప్రభుత్వ భూములను బఫర్ జోన్లను ఇలా చెప్పుకుంటూ పోతే ఏకంగా చెరువులను మింగేసిన అనేకమంది బడా బిల్డర్లు నగరంలో తిష్ట వేర్చుకు కూర్చుని కోట్లు గడించారు, గడిస్తున్నారు. ఇలా ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ కోట్లు గడించిన బిల్డర్లపై ఉక్కు పాదం మోపవలసిన ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వాళ్ల మోచేయి కింద నీళ్ల తాగుతున్నారని ప్రజలు బహటంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయడంలో కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కీలక పాత్ర వహించి ప్రభుత్వ భూములను పూర్తిస్థాయిలో కనుమరుగు చేశారు. నగర నడిమధ్యలో ఇలాంటి తంతు అనేకం జరిగాయి. నగర చుట్టుపక్కల ఇప్పటికి జరుగుతున్నాయి. అందులో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ లోని సర్వే నంబర్ 332, 334 ప్రభుత్వ భూమిలో పావని నిర్మాణ సంస్థ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఓ భారీ అపార్ట్మెంట్ నిర్మాణం చేస్తుంటే బాచుపల్లి తహసిల్దార్ పావని నిర్మాణ సంస్థ కు దాదాపు కోట్లలోనే అమ్ముడుపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మార్వో, ఆర్డీవో ఇలా అందరూ అమ్ముడుపోయారని సర్వేయర్ కూడా పూర్తిగా సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై స్థానికులు ఫిర్యాదు చేస్తే ఎడి సర్వేకు సిఫారసు చేశారు. అయితే ఆరు నెలలు దాటిపోయిన తహసిల్దార్, సర్వేయర్ ఎడి సర్వే చేయకపోవడం వెనుక భారీ స్థాయిలో లంచాలు అందాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల కనుసైగల్లోనే ఈ కబ్జా తతంగం జరుగుతోందని సర్వే కాకుండా సిబ్బందిని అధికారులను అడ్డుకుంటున్నారని ఇంతకు ముందే సిబ్బంది అధికారులు భారీగా లంచాలకు అమ్ముడుపోయి కబ్జాదారులకు భయపడి సర్వే చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తహసిల్దార్, ఆర్డీవో పూర్తిస్థాయిలో ఈ అవినీతిలో భాగం ఉన్నట్లు దీని వెనక కొంతమంది ఎమ్మెల్యేల హస్తముందన్న ఆరోపణలు ఉన్నాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను కాపాడుతామంటూ హైడ్రా ను ప్రవేశపెట్టింది మరి ఇలాంటి కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను కాపాడడంలో హైడ్రా పూర్తిగా విఫలం చెందిందని హైడ్రాలో కొంతమంది అవినీతి అధికారులు ఉండడం వల్ల ప్రభుత్వ స్థలాలను రక్షించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. హైడ్రా కొన్ని స్థలాల్లో హైడ్రామా చేస్తుందని చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం సమానమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరి బడా బాబులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు హైడ్రా కొమ్ముకాస్తుందా.? అందుకోసమే పావని నిర్మాణ సంస్థను హైడ్రా కాపాడుతుందా.? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మార్వో, ఆర్డీవోలపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తే ఎన్ని కోట్ల సొమ్ము చేతులు మారిందో.? ఎంతమంది ప్రజాప్రతినిధులు ఈ కబ్జా వ్యవహారంలో ఉన్నారో పూర్తి వివరాలు బయటికి వస్తాయని ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# బీహార్‌లో తెలంగాణ మోడల్

## 85 ఏళ్ల క్రితం ప్లాన్ వర్కౌట్ అవుతుందా.?



**పాట్నా (ప్రశ్న న్యూస్)** బిహార్‌లో నితీష్ కుమార్ సర్కార్‌ను పడగొట్టి ఆర్జేడీతో కలిసి అధికారాన్ని దక్కించుకోవాలనే లక్ష్యంతో గత కొంతకాలంగా తీవ్ర ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపడుతోంది. త్వరలోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు మొత్తం బిహార్‌లో వాలిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ అగ్రనేతలు బిహార్‌లో ఎన్నికల ప్రచారాన్ని ఇప్పటికే ప్రారంభించారు. ఇక గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వంపై ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో ఇప్పటికే ఓటర్ అధికార్ యాత్ర నిర్వహించిన రాహుల్ గాంధీ ఎన్నికల హీట్ పెంచారు. ఈ క్రమంలోనే తాజాగా హస్తం పార్టీ వ్యూహాత్మకంగా సీడబ్ల్యూసీ మీటింగ్‌ను బిహార్‌లో నిర్వహిస్తోంది.

ఇక బిహార్‌లో ఈ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించడానికి మరో చారిత్రక వ్యూహం కూడా ఉంది. 85 ఏళ్ల క్రితం 1940లో స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా జరిగిన సమావేశంతో పోల్చుతూ రానున్న బిహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కీలక వ్యూహాలను ఖరారు చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇది ఒకవైపు ప్రత్యర్థి బీజేపీతోపాటు మరోవైపు కూటమిలో భాగమైన ఆర్జేడీని కంట్రోల్ చేయాలనే లక్ష్యంతో జరుగుతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే హైదరాబాద్ ఫార్ములాను ఇప్పుడు బిహార్‌లో అనుసరించాలని హస్తం పార్టీ భావిస్తోంది. గతంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశం పార్టీకి విజయాన్ని అందించిందని ఇప్పుడు కూడా అదే ఫార్ములాను బిహార్‌లోనూ అమలు చేయాలని నిర్ణయించింది. సీడబ్ల్యూసీ సమావేశంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగి అది భారీ విజయానికి దారితీసిందని కాంగ్రెస్ అధిష్ఠానం బలంగా నమ్ముతోంది.

1940లో రాంగఢ్ వేదికగా జరిగిన సమావేశం స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మరికొన్ని రోజుల్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ దాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ కీలక తీర్మానాలను

2లో..

# గ్రూప్-1 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

## - సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి హైకోర్టు నుంచి ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. టీజీపీఎస్సీ గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్ లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్లు, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ దాఖలు చేసిన పిటిషన్ల తదుపరి విచారణను వచ్చే నెల 15వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ గ్రూప్-1 జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని, కుదరని పక్షంలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి తిరిగి 8 నెలల్లో రీఎగ్జామ్

2లో..

# అల్పపీడనం ఎఫెక్ట్..

## ఈనెల 30 వరకు వర్షాలు

### - హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రానికి వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ ఇచ్చింది. రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 30 వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అల్పపీడనాల ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ

2లో..

# వైఎస్ఆర్‌సీపీ బలహీనతే టీడీపీ ఆయుధం

## వైజాగ్ స్టీల్‌పై మాట్లాడకుండా పక్కాగా ఫిక్స్ చేసేసిన అధికార పార్టీ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేసినందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెబుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శాసనమండలిలో అధికార పార్టీ తీర్మానం ఆమోదించింది. ఈ తీర్మానానికి వైఎస్ఆర్‌సీపీ మద్దతు పలికింది. ఇలా అనడం కన్నా మద్దతు పలకాల్సిన పరిస్థితిని తెలుగుదశం పార్టీ సృష్టించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు, ప్రకటనలు చేయలేని పరిస్థితుల్లో వైఎస్ఆర్‌సీపీ ఉంది. అందుకే ఈ తీర్మానాన్ని వ్యూహాత్మకంగా ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం లభించేలా చేశారు. దీని వల్ల వైఎస్ఆర్‌సీపీ రాజకీయంగా ఓ మంచి ఆయుధాన్ని

2లో..



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్

## - లబ్ధిదారుల ఖాతాలోకి రూ.188.35 కోట్లు జమ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్

2లో..




# రైతు ద్రోహి కాంగ్రెస్.. ప్రజా ద్రోహి బీజేపీ

## - కేసీఆర్ సీఎం కాలేకపోవడంపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. యూరియా కోసం రోడ్డెక్కిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం రేవంత్ రెడ్డి సిగ్గుమాలిన పనితనానికి

2లో..

# పండుగ వేళ.. మందుబాబులకు బ్యాడ్‌న్యూస్

## - దసరా పండుగ రోజు మద్యం లభించకపోవచ్చు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో మద్యం ప్రియులకు ఈసారి దసరా పండుగ కొంత చేదుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాధారణంగా దసరా అనగానే పల్లెల్లోనూ

2లో..

# వైసీపీ 'డిజిటల్ బుక్'

## - అధికారంలోకి వచ్చాక లెక్క తేలుస్తామన్న జగన్

- టీడీపీ ప్రభుత్వ వేధింపులపై వైసీపీ 'డిజిటల్ బుక్' - పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన జగన్
- నారా లోకేశ్ రెడ్ బుక్‌కు కౌంటర్‌గా రూపకల్పన - ఫిర్యాదుల కోసం వెబ్‌సైట్, ఐవీఆర్ఎస్ నంబర్ ఏర్పాటు

అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ సీఎం జగన్ కీలక ప్రకటన చేసారు. పార్టీ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. రెడ్ బుక్ పేరుతో వైసీపీ కేడర్ ను వేధిస్తున్నారని వీరికి అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ తీసుకొస్తున్నట్లు జగన్ వెల్లడించారు. వేధింపులు అన్యాయానికి

2లో..




# జాగృతిలో చేరే కొత్తవారికి సముచిత స్థానం కల్పిస్తాం

## - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆహ్వానం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి

2లో..



# బీహార్‌లో తెలంగాణ మోడల్

చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పుడు నిర్వహించిన సీడబ్ల్యూసీ సమావేశాన్ని నిర్వహిస్తున్న సదాఖత్ ఆశ్రమానికి చారిత్రక ప్రాధాన్యత ఉంది. ఒకప్పుడు మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఈ సదాఖత్ ఆశ్రమంలోనే సమావేశాలు నిర్వహించేవారు. ఇక్కడే సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటంలో తన పాత్రను కాంగ్రెస్ మరోసారి గుర్తు చేయనుంది. ఇక ఈ పోరాటాన్ని రెండో స్వాతంత్ర్య పోరాటంగా ప్రచారం చేసుకోవాలని హస్తం పార్టీ భావిస్తోంది. ఇక పాట్నా సీడబ్ల్యూసీ సమావేశం ముఖ్యంగా 3 అంశాలపై దృష్టి సారించనుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘంపై చేస్తున్న ఓటర్ల జాబితాలో అవకతవకల ఆరోపణలను ఈ సమావేశం ద్వారా మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. రానున్న బిహార్ ఎన్నికల్లో పార్టీ బలాన్ని పెంచుకోవడంతోపాటు ప్రత్యర్థులపై విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించనున్నారు.

# వైఎస్ఆర్‌సీపీ బలహీనతే టీడీపీ ఆయుధం

కోల్పోయింది. భవిష్యత్ లో ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనే అంశంపై విమర్శలు చేయలేదు.

### స్టీల్ ప్లాంట్ ఓ కీలక రాజకీయ అంశం

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది ఏపీలో కీలక రాజకీయ అంశం. స్టీల్ ప్లాంట్ ను గతంలో కేంద్రం ప్రైవేటీకరణ చేయడానికి వేగంగా నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికల తర్వాత మారిన పరిస్థితుల్లో ఎన్డీఏలో నెంబర్ 2గా ఉన్న టీడీపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని స్పష్టం చేసింది. టీడీపీ డిమాండ్ కారణంగా ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గింది. భారీగా ఆర్థిక సాయం ప్రకటించి ప్లాంట్ ను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉండదని కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చెబుతోంది. కానీ కార్మికుల్లో, ఇతర రాజకీయ పార్టీల్లో మాత్రం సందేహాలు అలాగే ఉన్నాయి.

### ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరణ చేస్తున్నారన్న అనుమానాలు

స్టీల్ ప్లాంట్ లో ఖర్చులు తగ్గించుకునేందుకు సిబ్బందిని తగ్గించడంతో పాటు వివిధ రకాల పొదుపు చర్యలు తీసుకుంటున్నారు. పలు విభాగాల్లో ప్రైవేటు సంస్థలకు బాధ్యతలు ఇస్తున్నారు. ఇవన్నీ ప్రైవేటీకరణ సంకేతాలేనని కాంగ్రెస్, వైసీపీ నేతలు విమర్శిస్తూ వస్తున్నారు. మండలిలలో ప్రైవేటీకరణ చేయనందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని వైసీపీ పక్ష నేతగా సమర్థించిన బొత్స సత్యనారాయణ క్నూడా ప్రైవేటీకరణ జరుగుతోందని అంటున్నారు. ఇటీవల ఓ రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా పాల్గొన్నారు. అలాంటి నేతకు శాసనమండలిలో తీర్మానానికి మద్దతివ్వాల్సిన పరిస్థితి కల్పించారు. ఇప్పుడు మండలిలో ప్రైవేటీకరణ జరగదని సంతోషం వ్యక్తం చేసి తీర్మానానికి మద్దతిచ్చి బయట ప్రైవేటీకరణ జరుగుతోందని రాజకీయం చేస్తే అందరూ ఆయన విశ్వసనీయతను ప్రశ్నిస్తారు.

### కేంద్రంలోని బీజేపీని వ్యతిరేకించే స్థితిలో లేని వైసీపీ

వైసీపీ అధినేత జగన్ ఢిల్లీలో ఎన్డీఏకే బాసటగా ఉండాలనుకుంటున్నారు. ఏ బిల్లు పెట్టిన తనకు ఉన్న బలం మేరకు వైసీపీ ఎన్డీఏకు మద్దతు ఇస్తోంది. రాష్ట్రంలో ఎన్డీఏ ఉంది. రాష్ట్రంలో బీజేపీని ఏ మాత్రం విమర్శించడం లేదు. ఏపీలో ఉన్న ఎన్డీఏ కాని టీడీపీ అని టీడీపీనే విమర్శిద్దామని ఆ పార్టీ నేత ధర్మాన ప్రసాదరావు ఇప్పటికే పిలుపునిచ్చారు. బీజేపీతో ఉన్న అవసరాలు, ఆ పార్టీని ధిక్కరిస్తే తనపై ఉన్న కేసుల అంశం ఊపందుకుంటుందన్న భయంతోనే జగన్ కేంద్రానికి మద్దతిస్తున్నారన్న అభిప్రాయం ఉంది. జగన్ ఉన్న పరిస్థితిని అడ్వాంటేజ్ గా తీసుకున్న టీడీపీ కేంద్రానికి ధన్యవాదాల తీర్మానం పెట్టి బొత్సతోనే మద్దతు ఇచ్చేలా చేసుకున్నారు. ఇకపై స్టీల్ ప్లాంట్ విషయంలో రాజకీయం చేసే అర్హతను వైసీపీ కోల్పోయినట్లయింది. బీజేపీని వ్యతిరేకించలేకపోతున్న వైసీపీ అధ్యక్షుడు జగన్ విధానాన్ని టీడీపీ అడ్వాంటేజ్ గా తీసుకుని రాజకీయంగా నిర్వీర్యం చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# అల్పపీడనం ఎఫెక్ట్..

శాఖ పేర్కొంది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం రాబోయే 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉంది అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

### ఈనెల 30 వరకు భారీ వర్షాలు

ఇదిలా ఉంటే గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అది ఈ నెల 26 నాటికి వాయుగుండంగా మారనుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27న తీరం దాటే అవకాశం ఉంది అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. దీని ప్రభావంతో వివిధ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

### ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్‌తోపాటు మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ – మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

# గ్రూప్-1 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

నిర్వహించాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని టీజీపీఎస్సీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో, ఉన్నత న్యాయస్థానం డివిజ్ బెంచ్ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో గ్రూప్ 1 మెయిన్స్ ర్యాంకర్లకు భారీ ఊరట కలిగింది.

### డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణలో గ్రూప్ 1 ఉద్యోగాల కోసం దశాబ్దానికి పైగా నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. ఇదివరకే గ్రూప్ 1 పరీక్షా ఫలితాలు రెండు పర్యాయాలు రద్దు చేశారు. ప్రస్తుతం మెయిన్స్ పూర్తి చేసి ర్యాంకుల జాబితా వచ్చింది. ఉద్యోగులకు పోస్టింగ్ ఇవ్వడమే తరువాయి అన్న సమయంలో ఇలాంటివి జరగడం బాధాకరమని తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ పేర్కొంది. అయితే సింగిల్ బెంచ్ టీజీపీఎస్సీకి ఇంటిగ్రిటీ లేదంటూ పెద్ద మాటలు వాడకం సరికాదని అభిప్రాయపడింది.(గ్రూప్ 1 పోస్టుల అంశం పిటిసన్‌పై తెలంగాణ ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

'జనరల్ ర్యాంకింగ్ లిస్టును, తుది మార్కుల జాబితాను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ సమాధానపత్రాలను రీవాల్యుయేషన్ చేయాలని ఆదేశించింది. వీలుకాని పక్షంలో 8 నెలల్లోపు మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని తీర్పు ఇచ్చింది. చివరగా ఉమ్మడి ఏపీలో 2011లో గ్రూప్–1 నిర్వహించి పోస్టులు భర్తీ చేశారు.

ఆ తర్వాత 2022లో నిర్వహించగా ఆ పరీక్షను సుప్రీంకోర్టు రద్దు చేసింది. తరువాత లీకుల వ్యవహారం, వాల్యుయేషన్ లో అవకతవకల ఆరోపణలతో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సూచనతో తెలంగాణ హైకోర్టు ఫలితాలు రద్దు చేసింది. 14 ఏళ్లు పూర్తైనా గ్రూప్–1 నియామకాలు ఒక్కసారి జరగలేదు. ఇలాంటి పరిస్థితుల్లో సింగిల్ బెంచ్ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ ఆన్సర్ సీట్లు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు. జనరల్ ర్యాంకింగ్స్ విషయంలోనూ తప్పిదాలు జరిగాయన్న ఆరోపణల్లో నిజం లేదు" అని ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టు డివిజన్ బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

### ఆధారాలు లేవని సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టే

పరీక్ష నిర్వహణలో ఏమైనా మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు జరిగాయా అని హైకోర్టు సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అడిగారు. కొందరిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు.

ఎలాంటి ఆధారాలు చూపించలేదని, ఏపీలో గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా సెలక్ట్ అయ్యారని ఏజీ తెలిపారు. పురుషులకు వాష్‌రూమ్‌లు లేవన్న కారణంగా రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే సెంటర్ కేటాయించినట్లు చెప్పారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్ల జారీని తప్పుబట్టారని సీజేకు తెలిపారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. తప్పు పట్టేందుకు కారణాలు లేవని, సాక్ష్యాలు లేవని నిర్ధారించుకున్నాక డివిజన్ బెంచ్ నియామకాలకు అడ్డంకులు తొలగించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే ఇవ్వడంతో అటు టీజీపీఎస్సీకి, ఇటు గ్రూప్ 1 ర్యాంకర్లకు ఉపశమనం కలిగింది. దసరా పండుగ సమయంలో గ్రూప్ 1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు డివిజన్ బెంచ్ తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు ద్రోహి కాంగ్రెస్..ప్రజా ద్రోహి బీజేపీ

నిదర్శనమంటూ మండిపడ్డారు. ఇక జీఎస్టీ పేరుతో ఎనిమిదేళ్లుగా ప్రజల నుంచి రూ.15 లక్షల కోట్లు దోచుకున్న ప్రధాని మోడీ, ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి పండుగ చేసుకోవాలనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు ఒంటెల రోహిత్ రెడ్డి, గోగుల గౌతమి రెడ్డి (సీనియర్ గైనకాలజిస్ట్) బుధవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను కేటీఆర్‌ఎండగట్టారు.

### రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పిస్తున్న రేవంత్ రెడ్డి

అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 'రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డిది సిగ్గుమాలిన ప్రభుత్వం. యూరియా కోసం రైతులు రోడ్డెక్కితే పోలీసులతో పొట్టు పొట్టు కొట్టిస్తున్నారు. సూర్యాపేటలో యూరియా ఆందోళనలో పాల్గొన్న గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఈ దాష్టికాన్ని మేము వదిలిపెట్టం'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. 'ఎస్సీ, ఎస్టీ, మానవ హక్కుల కమిషన్ల దృష్టికి తీసుకెళ్తాం. రైతులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెప్పిన 'మొహబ్బత్ కీ దుకాణ్'? పాత రోజులు తెస్తానన్న రేవంత్ రెడ్డి అన్నంత పని చేసి, రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పిస్తున్నాడు. ఈ దుస్థితి తెలంగాణకు ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలి' అని కేటీఆర్ హితవు పలికారు.

### ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. 'జీఎస్టీలోని అడ్డగోలు స్లాబులతో 8 ఏళ్లలో రూ.15 లక్షల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు బీహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి ప్రజలను పండుగ చేసుకోమనడం మోసం కాదా? దోచుకున్న ఆ డబ్బంతా తిరిగి ప్రజలకు చెల్లించాలి. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది?'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. '2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్లు వంటి హామీలను నిలబెట్టుకోలేకపోయారు. కానీ, దేవుడి పేరు చెప్పి ఎన్నికల్లో గెలుస్తున్నారు. రూ.350 ఉన్న సిలిండర్‌ను రూ.1200, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100 దాటించారు. వీటి ధరలు తగ్గిస్తే ప్రజలు పండుగ చేసుకుంటారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా'అని కేటీఆర్ విమర్శించారు. 'పకోడీలు అమ్మడాన్ని కూడా ఉద్యోగంగా చెప్పుకోవడం బీజేపీ నేతల మూర?త్వం. శ్రీరాముడు కూడా బీజేపీ మోసాన్ని గ్రహించి అయోధ్యలో ఆ పార్టీని ఓడించారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### చంద్రబాబు ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి

'ప్రధాని నరేంద్ర మోడీ,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆడిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోవర్టుగా వ్యవహరిస్తున్నారు అని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. 'చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుంటే తప్పులేదు గానీ, కేసీఆర్ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారు. రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యమో ప్రజలు కూడా ప్రశ్నించలేదు. అవినీతి జరిగి ఉంటే బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, సొరంగాలు ఎవరు కట్టారు?'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు.

### మోసపోతే గోసపడతాం అని కేసీఆర్ ముందే హెచ్చరించారు

'గత ఎన్నికల్లో ఓటమికి ప్రజలను నిందించాల్సిన అవసరం లేదని, నాయకులుగా తామే విఫలం అయ్యామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయనంతగా కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేశారు. కానీ పదేళ్లలో మనం చేసిన పనులను ప్రజలకు సరిగ్గా చెప్పుకోలేకపోయాం. నాయకులుగా మనమందరం విఫలమయ్యాం. 'మోసపోతే గోసపడతాం' అని కేసీఆర్ ముందే హెచ్చరించారు. ఆయన చెప్పినట్లే ఇవాళ రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉన్నాయి. ఎమ్మెల్యే ఓడిపోయినా ఫర్వాలేదు, కేసీఆర్ గెలిస్తే చాలని ప్రజలు భావించడం వల్లే మనకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి' అంటూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మాజీమంత్రి గంగుల కమలాకర్, వినోద్ కుమార్ కష్టపడి కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తెస్తే కాంగ్రెస్ దాన్ని ఆగం చేస్తోంది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

### స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

'డాక్టర్ గౌతమి రెడ్డి స్ఫూర్తితో విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి వచ్చి తెలంగాణను కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. "స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష' అన్న ప్రొ. జయశంకర్ సార్ మాటలను నిజం చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు, నీళ్లు, యూరియా ఎలా వచ్చాయి? కాంగ్రెస్ రాగానే ఎందుకు కరువయ్యాయి? రేవంత్ రెడ్డికి సత్తా లేకపోవడమే ఇందుకు కారణం. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు కేసీఆర్ ఆపలేదు. తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన రాష్ట్రాన్ని 'క్యాన్సర్ పేషెంట్' అంటూ రేవంత్ పరువు తీస్తున్నాడు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ ప్రజలు మరోసారి చైతన్యవంతమైన తీర్పు ఇవ్వాలి'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్

డైరెక్టర్ వీపీ గౌతం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలియజేశారు.

### దశల వారీగా రూ.5 లక్షలు జమ చేస్తున్నాం

ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వివరించారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వీపీ గౌతం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.

### రూ.188.35 కోట్ల బిల్లులు చెల్లింపు

ఇకపోతే ఈ వారంలో రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

### ఇంతవరకు విడుదల చేసిన బిల్లుల వివరాలు

బేస్ మెంట్ స్థాయి : రూ. 1210.76 కోట్లు (1,21,076 ఇండ్లకు)
రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) : రూ.252.64 కోట్లు (25,264 ఇండ్లకు)
రూఫ్ క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి) : రూ. 155.44 కోట్లు (7,772 ఇండ్లకు)
ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు ఆధార్ నెంబరు ఆధారంగా నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం పేర్కొన్నారు.

# రోడ్డుపై మృతి చెందిన కుక్కను తొలగించిన హెడ్ కానిస్టేబుల్

బోధన్, : జుక్కల్ సెగ్మెంట్ మహమ్మద్ నగర్ మండల పరిధిలోని బాన్సువాడ– ఎల్లారెడ్డి–నిజాంసాగర్ ప్రధాన రహదారిలో బొగ్గుగుడిసె చౌరస్తా వంతెనపై రోడ్డుపై మృతి చెందిన కుక్క మృతదేహాన్ని ఎల్లారెడ్డి పోలీస్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి, సహచర పోలీసులతో కలిసి తొలగించి మానవత్వం చాటుకున్నారు. రోడ్డుపై కుక్క మృతదేహం ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# జాగృతిలో చేరే కొత్తవారికి స్థానం కల్పిస్తాం

ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరఫున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

# వైసీపీ 'డిజిటల్ బుక్'

గురవుతున్న వారు ఫిర్యాదు చేసేందుకు క్యూ ఆర్ కోడ్ తో పాటుగా ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ కేటాయించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల పైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తాను ఇక పోరుబాటలో పాల్గొంటానని ప్రజల్లోనే ఉంటానని జగన్ వెల్లడించారు.

### డిజిటల్ బుక్ లాంఛ్

పార్టీ నేతల భేటీలో జగన్ కీలక అంశాలను ప్రస్తావించారు. అయిదేళ్ల కాలంలో వైసీపీ చేసిన అప్పు కూటమి ప్రభుత్వం 16 నెలలోనే చేసిందని చెప్పారు. వైసీపీ హయాంలో చేసిన బడులు, ఆస్పత్రుల నాడు నేడు కూటమి నేతలు గాలికి వదిలేసారని చెప్పుకొచ్చారు. ఏ ఎన్నికలు వచ్చినా కేడర్ నేతలు సిద్దంగా ఉండాలని జగన్ నిర్దేశించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మోసాల ను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ప్రభుత్వం చేయకూడని పనులు అన్నీ చేస్తుందని జగన్ వ్యాఖ్యానించారు. ఇసుక దోచుకుంటున్నారని జగన్ విమర్శించారు. బెల్టు షాపుల పేరుతో ప్రతీ గ్రామంలో వేలం ద్వారా కేటాయింపులు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యా రంగాన్ని తమ మద్దతు దారుల కార్పోరేట్ విద్యా సంస్థలకు అప్పగిస్తున్నారని జగన్ ఫైర్ అయ్యారు.

### వదిలేదు లేదు

పార్టీలోని అన్ని కమిటీలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జగన్ నిర్దేశించారు. అమరావతికి లక్ష కోట్లు ఖర్చు చేస్తున్న చంద్రబాబు మెడికల్ కాలేజీలకు అయిదు వేల కోట్లు ఖర్చు చేయలేరా అంటూ జగన్ నిలదీసారు. సంపద సృష్టిస్తానని చెప్పి సంపద దోచేస్తున్నారని మండిపడ్డారు. డిజిటల్ బుక్ ఆవిష్కరించిన జగన్ ఇక నుంచి పార్టీ కార్యకర్తలు ఎవరు ఇబ్బంది పడుతున్నా దీని ద్వారా పార్టీ నాయకత్వానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. రెడ్ బుక్ ద్వారా వైసీపీ శ్రేణులను వేధించిన వారిని వదిలేని లేదని జగన్ తేల్చి చెప్పారు. రిటైర్ అయిన వారిని వదలేది లేదని ఇప్పటికే తేల్చి చెప్పామని జగన్ గుర్తు చేసారు. కార్యకర్తలను వేధించిన వారిని వదిలేది లేదని జగన్ మరోసారి స్పష్టం చేసారు.

### ఇక ప్రజల్లోనే

16 నెలల కూటమి ప్రభుత్వ వైఫల్యాల పై పోరాటాలకు సిద్దం కావాలని జగన్ పిలుపునిచ్చారు. ఎవరిపైన అక్రమ కేసులు పెట్టి వేధించినా పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మెడికల్ కాలేజీలపై ఉద్యమించాలని జగన్ నిర్దేశించారు. అదే విధంగా యూరియా కొరత పై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏనాడు యూరియా కొరత రాలేదని గుర్తు చేసారు. డిసెంబర్ 15 నాటికి అన్ని కమిటీల నియామకం పూర్తి చేయాలని స్పష్టం చేసారు. తాను ఇక నిరసనల్లో పాల్గొంటానని జగన్ కీలక ప్రకటించారు.

# పండుగ వేళ.. మందుబాబులకు బ్యాడ్‌న్యూస్

పట్టణాల్లోనూ ఉత్సాహం అట్టహాసంగా ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణలో పూల బతుకమ్మలతో పాటు మాంసం, మద్యం సర్వసాధారణమైపోతాయి. అయితే ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. ఎందుకంటే అక్టోబర్ 2న దసరా పండుగ, గాంధీ జయంతి ఒకే రోజున పడటంతో మద్యం, మాంసం అమ్మకాలపై పెద్ద చర్చ సాగుతోంది. గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా డ్రై డే పాటించడం ఒక సుదీర్ఘ సంప్రదాయం. ఆ రోజు మద్యం దుకాణాలు, బార్‌లు, పబ్‌లు పూర్తిగా మూసివేస్తారు. అలాగే మాంసం దుకాణాలు కూడా బంద్ చేస్తారు. అందువల్ల ఈసారి దసరా రోజున మద్యం, మాంసం అందుబాటులో లేకపోవడం ఖాయం అనే భయాందోళనలు ప్రజల్లో కనిపిస్తున్నాయి. అధికారులు ఈ అంశంపై చర్చలు జరుపుతున్నా మినహాయింపులు ఇచ్చే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయని తెలుస్తోంది. దీంతో దసరా రోజున మద్యం లేకుండా పండుగ జరుపుకోవడం కష్టమని భావించే వారు ముందుగానే తమ అవసరాలకు సరిపడా సీసాలు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. గత ఏడాది దసరా పండుగలో మద్యం విక్రయాలు విపరీతంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రానికి 11 రోజుల్లోనే రూ.1285 కోట్ల ఆదాయం లభించింది. ఈసారి మాత్రం డ్రై డే కారణంగా అమ్మకాలపై గణనీయమైన ప్రభావం పడనుంది. రాష్ట్ర ఖజానాకు కూడా తగినంత ఆదాయం తగ్గే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. సమాజంలో కొంతమంది మాత్రం మద్యం లేని దసరా పండుగ గాంధీ సిద్ధాంతాలకు దగ్గరగా ఉంటుందని భావిస్తున్నారు. పండుగ అంటే భక్తి, ఆనందం, కుటుంబ సమేతంగా జరుపుకోవడం కావాలని వారు చెబుతున్నారు. మరికొందరు మాత్రం పండుగ కిక్కు సుక్కా ముక్కా లేకుండా అసలు రాదని అంటున్నారు. ఈ భిన్నాభిప్రాయాల మధ్య ఈసారి దసరా పండుగ మద్యం ప్రియులకు మరింత సవాలు కానుంది.

# రాజేంద్రనగర్ లో వ్యక్తి దారుణ హత్య

రాజేంద్రనగర్, : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో బుధవారం ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో రక్తం మడుగులో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేసినట్లు ఆనవాళ్లు కనిపించాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీ సాయంతో ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు.

# బ్లీచింగ్ పౌడర్ వాసనతో మహిళ మృతి

సనత్‌నగర్, : హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్ పరిధిలోని ఎర్రగడ్డ హైమావతినగర్‌కు చెందిన లక్ష్మి, బల్కంపేటలోని ఒక గిఫ్టింగ్ షాప్‌లో పనిచేస్తుండగా, బాత్రూం శుభ్రం చేయడానికి బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించింది. దాని వాసన పీల్చడం వలన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయింది. వెంటనే ఆమెను అమీర్ పేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

## శ్రీ సాయి నగర్ కాలనీలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



ఉప్పల్,: మేడ్చల్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మి నరేందర్ కుటుంబ సభ్యులు కూడా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## దసరా సెలవుల్లో విద్యార్థులకు

# వృత్తి విద్య శిక్షణ ప్రారంభం



ఆదిలాబాద్, : పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ సిర్పూర్ (యూ) విద్యార్థులకు దసరా సెలవుల్లో భాగంగా బుధవారం ఉట్నూరులోని ఆన్లైన్ కంప్యూటర్ సెంటర్లలో వృత్తి విద్యపై 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ వెంకటస్వామి, ఒకేషనల్ ట్రైనర్ చంద్రకాంత్, రాహుల్ ఈ శిక్షణను ప్రారంభించారు. సెలవుల్లో లభించే సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యార్థులు శిక్షణలో మరింత రాణించగలరని, వారిలో నైపుణ్యం పెంపొందే అవకాశం ఉందని వారు తెలిపారు. మంహిత ఆన్లైన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, శ్రీలక్ష్మీ ప్రింటింగ్ ప్రెస్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ అందించి, అనంతరం సర్టిఫికెట్లు అందజేయనున్నారు.

## భారీ వర్షాల కారణంగా

# రాకపోకలకు అంతరాయం

బోథ్, : ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బాసర వద్ద గోదావరి ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. ప్రవాహ ఉధృతితో బాసరలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బాసర ఆలయం-గోదావరి రహదారి మునిగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో నవరాత్రి ఉత్సవాలకు హాజరవుతున్న భక్తులు పుణ్యస్నానాలు ఆచరించలేక వెనుదిరుగుతున్నారు. గోదావరి ఘాట్ వద్ద వ్యాపారులు భక్తులు లేక ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# చెరువు నీటిలో మునిగిన వరి పంట

ఖానాపూర్, : జన్నారం మండలంలోని హాస్టల్ తండా గ్రామ శివారులో భారీ వర్షాల కారణంగా చెరువులోకి వరద నీరు చేరడంతో రైతుల వరి పంటలు నీట మునిగిపోయాయి. రైతు బాదావత్ రామారావు రెండు ఎకరాలు, బి.శ్రీకాంత్ ఒక ఎకరం, బి.చందు 20 గుంటలలో వేసిన వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో తీవ్రంగా నష్టపోయామని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. పలు గ్రామాల శివార్లలో కూడా ఇలాగే పంట నష్టం జరిగినట్లు సమాచారం.

## పిడుగుపాటుతో దెబ్బతిన్న ఆలయాన్ని

# పరిశీలించిన ఎండోమెంట్ ఏఈ

నిర్మల్,: నిర్మల్ జిల్లా మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో మూడు రోజుల క్రితం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంపై పిడుగు పడింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నిర్మల్ జిల్లా ఎండోమెంట్ ఏఈ శ్యామ్, ఆలయాన్ని సందర్శించి, జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. పై అధికారులకు ఈ వివరాలను తెలియజేస్తానని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో దేవాదాయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా వైద్యుల సూచన

## గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

ముథోల్, : జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా వైద్య నిపుణులు డా.శ్రావ్య, డా.ప్రీతి, డా.లక్ష్మీ గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై మహిళలు దృష్టి సారించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, వైద్య పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పెద్దపల్లి, : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం పెద్దపల్లి మండలం అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో రూ. 28 లక్షల నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసి ఇంటి నిర్మాణాలకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరు ్హలైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పేదల కళ్లల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

# ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరం

జగిత్యాల, : జగిత్యాల మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. క్యాన్సర్, స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం పరీక్షల సరళిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ పాల్గొన్నారు.

## రాంలీలా కమిటీపై మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు:

మానకొండూరు, : మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రాంలీలా పేరుతో కోటి 15 లక్షలు వసూలు చేశారన్న ఆరోపణలను రాంలీలా కమిటీ సభ్యులు ఖండించారు. మహాత్మనగర్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ ఆరోపణలు నిరాధారమైనవని, రసమయికి ఇటువంటి ఆరోపణలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. దమ్ముంటే సాక్ష్యాలతో బయటపెట్టాలని సవాల్ విసిరిన కమిటీ సభ్యులు, రాంలీలా కార్యక్రమాన్ని సినిమా ప్రమోషన్లకు వాడుకున్నది రసమయియేనని మండిపడ్డారు.

## ఎలక్ట్రికల్ ఐరన్ షాప్‌ను

# ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి, : గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్వై కార్యకర్త ఉప్పుగండ్ల జలంధర్ రెడ్డి, బోయినిపల్లి మండల కేంద్రంలో నూతన ఎలక్ట్రికల్ %డ% ఐరన్ షాప్ ను బుధవారం చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. బోయినిపల్లి మండల కేంద్రంలో నాణ్యమైన, ఐరన్, స్టీల్ వస్తువులు అందుబాటులోకి తెచ్చినందుకు జలంధర్ రెడ్డిని అభినందించారు. ఈ అవకాశాన్ని బోయినిపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మెట్ పల్లిలో మార్కండేయ మందిర నిర్మాణానికి రూ. 51,116 విరాళం

కోరుట్ల, : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో బుధవారం శివ భక్త మార్కండేయ మందిర నిర్మాణానికి పద్మశాలి సంఘ ప్రచార కార్యదర్శి ద్యావనపెల్లి గణేష్ తన తండ్రి నరహరి తరపున రూ. 51,116 విరాళం అందించారు. ఈ విరాళంతో ఆయన మందిర పునర్నిర్మాణంలో రాజపోషకులుగా సభ్యత్వం పొందారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం మాట్లాడుతూ, గణేష్ కుటుంబానికి శ్రీ శివభక్త మార్కండేయ స్వామి, శక్తి గణపతి స్వామిల అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## మెట్ పల్లిలో స్వచ్ఛ నారి శక్తి పరివార్

# అభియాన్ ప్రారంభం

ధర్మపురి, : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో బుధవారం స్వచ్ఛ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సాయిరాం కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్లో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారి అనారోగ్య పరిస్థితులకు అనుగుణంగా మందులు అందించారు. అంగన్వాడి ఆధ్వర్యంలో బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం కూడా అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వెంకటేష్, స్రవంతి, అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడి మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



ఖమ్మం, : చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహమ్మద్ సాజీద్ హుస్సేన్ (సజ్జు) బుధవారం రాత్రి రుద్రంపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ వార్త తెలిసిన వెంటనే, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సాజీద్ హుస్సేన్ పార్థివదేహాన్ని సందర్శించి, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# లంకపల్లి వాసికి సీఎం రిలీఫ్ చెక్కు

సత్తుపల్లి, : పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన కుంభగిరి యేసుదాసుకు కాంగ్రెస్ యువ నాయకులు మానస నాని రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం అందించారు. ఈ సందర్భంగా యేసుదాసు, సహకరించిన పొంగులేటి, మువ్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూడా పాల్గొన్నారు.

## తెలంగాణలో తలసేమియా

# చిన్నారులకు రక్తదానం

వైరా, : వైరాలో, ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రమ సేవా సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, మానవతా దృక్పథంతో ముందుకు రావాలని యువతకు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మధిర, : తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నక్కెరకంటి కృష్ణలు బుధవారం ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యలను మర్యాదపూర్వకంగా కలిసి, మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంకు భూమి పూజ



డోర్నకల్, : మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని నిధానపురం గ్రామంలో బుధవారం, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రం నూతన భవనానికి భూమిపూజ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నూతన భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఎర్రబెల్లి దయాకర్ రావు

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

వర్ధన్నపేట, : పర్వతగిరి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ దుర్గామాత దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, సొసైటీ డైరెక్టర్ సందెల నవీన్, దేవీలాల్, హర్ష, మరియు జిల్లా మండల గ్రామీణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# కురవి వీరన్న ఆలయం లో పూజలు

మహబూబాబాద్, : మహబూబాబాద్ జిల్లా కురవి వీరన్న ఆశీస్సులు తీసుకొని, సబ్ జూనియర్ బాలుర, బాలికల కబడ్డీ జట్లు రాష్ట్రస్థాయి పోటీలకు బుధవారం బయలుదేరాయి. కురవి ఆలయంలో కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, జట్లు గెలుపొందాలని ఆకాంక్షించారు.

# ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

# కళాశాలలో ఘనంగా వేడుకలు

వరంగల్ ఈస్ట్,: లాల్ బహదూర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఏ. రాఘవేందర్ రెడ్డి, ఉమ్మగొని శ్రీనివాసులు, ఇంగే రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో, ఎన్.సీ.సీ ఆఫీసర్ సదానందం సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి రమణారెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

స్టేషన్‌ఘన్‌పూర్, : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జఫర్గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ప్రజా సమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, అంతర్గత రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్వచ్ఛభారత్ అనంతరం చాయ్ పే చర్చలో పాల్గొని, బుర్ర తిరుపతి గౌడ్ కుమార్తె సంకీర్తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వరంగల్ మార్కెట్ రోడ్లు అస్తవ్యస్తం:

వరంగల్ వెస్ట్,: గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ వ్యవసాయ మార్కెట్ పరిసర ప్రాంతాలలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. నిత్యం రైతులు పండించిన పంటలను కోల్డ్ స్టోరేజీలలో పెట్టుకునేందుకు, విక్రయించేందుకు ఇక్కడికి వస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశాలలో కోల్ స్టోరేజ్ లకు, ఫ్యాక్టరీలకు వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. స్థానిక కార్పొరేటర్ కు, మున్సిపల్ అధికారులకు పలుమార్లు అర్జీలు పెట్టిన పట్టించుకునే నాధులే కరువయ్యారని రైతులు వాపోతున్నారు.

# పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

మెదక్, : రామాయంపేట మండలంలోని స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సేవా పక్షంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి పార్టీ కృషి చేస్తుందని, ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## గజ్వేల్ సంతోషిమాత ఆలయంలో

# శరన్నవరాత్రి ఉత్సవాలు

గజ్వేల్,: గజ్వేల్ శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ మాట్లాడుతూ, దైవనామ స్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోషిమాత సేవా సమితి సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం

# ముందు కార్మికుల ధర్నా

సంగారెడ్డి, : సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. పని ఒత్తిడి తగ్గించాలని, ప్రమాదానికి గురైన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హామీతో ఆందోళన విరమించారు.

## వాసవి దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు

నారాయణఖేడ్,: సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. అమ్మవారి ఉత్సవమూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, గాయత్రీ మాత రూపంలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు మేడం రాధా కిషన్, సభ్యులు జూలకంటి బుచ్చి లింగం పాల్గొన్నారు.

## బొల్లారం పాఠశాలలో

# మార్నింగ్ వాకర్స్ శ్రమదానం

పటాన్‌చెరు,: బొల్లారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మార్నింగ్ వాకర్స్ శ్రమదానం చేశారు. పాఠశాల మైదానంలో పోగైన చెత్తాచెదారాన్ని వారు శుభ్రం చేసి తొలగించారు. స్వచ్ఛత పాటిస్తేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పలువురు వాకర్స్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## జడ్చర్లలో కుక్కలు సైర్య విహారం...

# వ్యక్తికి తీవ్ర గాయాలు

జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. బుధవారం, పట్టణానికి చెందిన బుచ్చయ్య ఇంటికి తిరిగి వస్తుండగా హనుమాన్ టెంపుల్ సమీపంలో కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ఆయన నడుము, వీపు పైభాగంలో గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. పట్టణంలో కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## దామగ్నపూర్‌లో విస్తృతంగా

# దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన

దేవరకద్ర, : మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం దామగ్నపూర్ గ్రామంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పీహెచ్సి భవనం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## దామగ్నపూర్‌లో విస్తృతంగా

# దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన

మహబూబ్‌నగర్, : మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం దామగ్నపూర్ గ్రామంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పర్యటించారు. స్థానిక నాయకులతో కలిసి డ్రైనేజీలు, సీసీ రోడ్లు, పీహెచ్సి భవనం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## మహబూబ్ నగర్: కాంస్య పతకం

# సాధించిన మహిళ కానిస్టేబుల్

నారాయణపేట, : హరియాణాలో ఈ నెల 20 నుంచి 24 వరకు జరుగుతున్న 74వ ఆల్ ఇండియా పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్ (ఆర్మ్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్) 2025-26లో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహిళా కానిస్టేబుల్ రాధిక కాంస్య పతకం సాధించింది. 80o కేటగిరీలో అద్భుత ప్రతిభ కనబరిచిన రాధికను బుధవారం ఎస్పీ డీ. జానకి ప్రశంసించారు.

## పది రోజుల పాటు సాగనున్న
# శరన్నవరాత్రుల ఉత్సవాలు



**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** సాధారణంగా నవరాత్రుల పండగ తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. కానీ ఈ సంవత్సరం పది రోజుల పాటు జరుపుకుంటుండడం విశేషం. దీనికి కారణం చంద్రుని గమనం, తిథుల సర్దుబాటు వలన ఒక తిథి రెండు రోజుల పాటు కొనసాగడమే. ఈ నేపద్యంలో అక్టోబర్ 25 న చవితి తిథి రెండు పాటు ఉండటం వల్ల నవరాత్రులు పది రోజులకు పెరిగింది. ఇది ఒక అరుదైన ఖగోళ సంఘటన. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం చాంద్రమానం లెక్కల ఆధారంగా ఇలాంటి మార్పులు సంభవిస్తాయి. ఇది కేవలం మతపరమైన నమ్మకం కాదు ఖగోళ శాస్త్రానికి సంబంధించిన లెక్క. పండుగ రోజులు పెరగడం శుభసూచకం. ఈ నేపథ్యంలో దేవదేవిని ఎక్కువ రోజులు పూజించడం వల్ల మరింత మంచి ఫలితాలు వస్తాయని ధార్మిక పండితులు చెబుతున్నారు. నవరాత్రుల సమయంలో వాతావరణంలో మార్పుల కారణంగా అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉంది. ఈ సమయంలో ఉపవాసాలు చేయడం ద్వారా శరీరం డిటాక్సిఫై అవుతుంది. నవరాత్రుల వ్యవధి పెరిగినప్పుడు ఉపవాసం, ఆధ్యాత్మిక సాధనలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది. నవరాత్రులకు రామాయణంతో కూడా సంబంధం ఉంది. రావణుడిని సంహరించడానికి ముందు శ్రీరాముడు అమ్మవారిని పూజించాడని నమ్ముతారు. అమ్మవారి ఆశీస్సులతోనే రాముడు రావణుడిపై విజయం సాధించాడు. నవరాత్రులు సంవత్సరానికి నాలుగు సార్లు వచ్చినప్పటికీ చైత్ర, శరదియ నవరాత్రులకు మాత్రమే ప్రాధాన్యత ఉంది. మిగిలిన రెండు గుప్త నవరాత్రులు, ఆషాఢ, మాఘ నవరాత్రులు. ఈ గుప్త నవరాత్రులలో సాధన, యోగం, ధ్యానం వంటివి చేస్తారు. ముఖ్యంగా తాంత్రిక సాధన చేసే వారికి ఇవి చాలా ముఖ్యమైనవి. ఇది కాళీ, తారాదేవి, త్రిపురసుందరి, ధూమావతి, బగ్లాముఖి, భువనేశ్వరి, చిన్నమస్తా, త్రిపుర భైరవి, మాతంగి, కమలాదేవితో సహా పది మహావిద్యలను ఆరాధిచవచ్చు. ఆరాధన సాధకుడికి అరుదైన, ప్రత్యేక శక్తులను ప్రసాదిస్తుందని నమ్ముతారు. నవరాత్రి చరిత్ర దేవి పురాణం, రామాయణం వంటి పురాతన గ్రంథాలలో పాతుకుపోయింది. దీని సంప్రదాయాలు భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో మారుతు ఉంటాయి. ఇందులో దుర్గాదేవి తొమ్మిది రూపాల పూజ ఉంటుంది. రామాయణం ప్రకారం అశ్విని మాసంలోని ప్రకాశవంతమైన పక్షం నవరాత్రి నెలలో శ్రీరాముడు రావణుడిని చంపే ముందు దుర్గాదేవిని పూజించారు. అతని భక్తికి సంతోషించిన దేవి అతనికి విజయాన్ని అనుగ్రహించింది. నవరాత్రి సంవత్సరానికి ఏనాలుగు సార్లు వస్తుంది. కానీ రెండు మాత్రమే గణనీయంగా జరుపుకుంటారు. చైత్ర, వసంత ఋతువు, శారదియ, శరదృతువు. మిగిలిన రెండింటినీ గుప్త నవరాత్రి అని పిలుస్తారు. ఇవి సాపేక్షంగా అంతగా ప్రసిద్ధి చెందలేదని పండితులు చెబుతున్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను
# తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

**- సీ.ఐ కరుణాకర్, ఎస్.ఐ లు కుమారస్వామి, మల్లేష్, రవి కిరణ్ ,సుప్రియ**

**- దుర్గా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దసరా పండుగ భద్రత పరమైన ఏర్పాట్లు**




**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. సీ.ఐ కరుణాకర్, ఎస్.ఐ లు కుమారస్వామి, మల్లేష్, రవి కిరణ్ ,సుప్రియ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్,

**- స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ సందర్బంగా**

**- ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో**



**జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)** స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ సందర్బంగా జగిత్యాలలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమక్షంలో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# తెలుగు తల్లి ఫ్లైఓవర్‌ను ‘తెలంగాణ తల్లి’గా పేరు మార్పు

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ బుధవారం తీసుకున్న కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు తల్లి ఫ్లైఓవర్‌ను ‘తెలంగాణ తల్లి ఫ్లైఓవర్’గా పేరు మార్చాలని సిఫారసు చేసిన తీర్మానించింది. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతలో జరిగిన సమావేశంలో 14 అజెండా అంశాలు, 10 టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ పేరు మార్పును రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. 1990ల చివరలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉండేవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెక్రటేరియట్ వద్ద రోజూ జరిగే ట్రాఫిక్ జామ్‌లు ప్రజలను ఇబ్బంది పెట్టేవి. దీని నుంచి ఉపశమనం కలిగించడానికి 1997లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. రూ.50 కోట్లు ఖర్చు అంచనా వేశారు. సెక్రటేరియట్ పాత గేట్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్ వరకు 2.3 కిలోమీటర్ల పొడవుతో, ఇది హైదరాబాద్‌లోని అతి పొడవైన ఫ్లైఓవర్‌గా రూపొందించారు. నిర్మాణం సమయంలో, అంబేద్కర్ విగ్రహాన్ని తాత్కాలికంగా తరలించడం, స్లిప్ రోడ్లు నిర్మించడం వంటి సవాళ్లు ఎదుర్కొన్నారు. ఫలితంగా ప్రాజెక్ట్ 7 సంవత్సరాలు ఆలస్యమైంది. చివరకు 2005 జనవరి 22న, కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఆయనే దీనికి ‘తెలుగు తల్లి ఫ్లైఓవర్’ అనే పేరు పెట్టారు, ఇది తెలుగు సంస్కృతి, తల్లి గౌరవానికి ప్రతీకంగా నిలిచింది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. అప్పటి నుంచి హైదరాబాద్ రవాణా వ్యవస్థలో కీలక భాగంగా మారింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ‘తెలుగు తల్లి’ పేరు మార్చాలని డిమాండ్ గట్టిగా వినిపించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసింది. బుధవారం జరిగిన సమావేశంలో 14 అజెండా అంశాలు 10 టేబుల్ ఐటమ్‌లు చర్చించారు. అందులో పేరు మార్పు ప్రధానమైనది. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం సిఫారసు చేశారు. ఈ నిర్ణయం త్వరలోనే అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు. మేయర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ,”ఈ నిర్ణయం తెలంగాణ ప్రజల గౌరవాన్ని పెంచుతుంది. హైదరాబాద్‌లోని ప్రతి నిర్మాణం మన రాష్ట్ర చరిత్రను స్మరించాలి” అని అన్నారు. మరోవైపు, ఈ ఫ్లైఓవర్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఫ్లైఓవర్ రెండు వైపులా ఆర్చ్‌లు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆర్చ్‌లు తెలంగాణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే డిజైన్‌తో ఉంటాయని చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు రూ.5 కోట్లు కేటాయించారు. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ చర్యలు ఫ్లైఓవర్‌ను కేవలం రవాణా మార్గంగా కాకుండా, టూరిస్ట్ స్పాట్‌గా మారుస్తాయి. ఈ సమావేశంలో రైతీబౌలి–నానల్‌నగర్ జంక్షన్ వద్ద మల్టీ–లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి 398 కోట్ల రూపాయలు కేటాయించారు. రసూల్పురాలో వై–షేప్ ఫ్లైఓవర్‌కు 150 కోట్ల రూపాయలు ఆమోదం తెలిపారు.

# జ్ఞానం, శోభ, శక్తికి మూర్తిరూపం “లలిత త్రిపుర సుందరీదేవి”

## (శరన్నవరాత్రుల్లో నాల్గవ రోజు)



లలిత త్రిపుర సుందరి దేవి హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన దేవతలలో లలిత త్రిపుర సుందరీదేవికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ తల్లిని దైవిక స్త్రీ శక్తిగా పరిగణిస్తారు. అలాగే ఆది పరాశక్తి అని కూడా అంటారు. అందం, దయ, శక్తి, సృష్టి, స్థితి లయలకు ప్రతీక. ఆమె శ్రీ చక్రానికి అధిష్టాన దేవత, జ్ఞానం, శోభ, శక్తికి మూర్తిరూపం. అమ్మవారిని స్కందమా రూపంలో కూడా కొలుస్తారు. నిత్యం కాంతిని వెదజల్లుతు ఓ చేతిలో పాశం, అంకుశం, చెరకువిల్లు, పూల బాణాలతో తనను భక్తి శ్రద్దలతో కొలిచే భక్తులందరికీ అభయమిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### లలిత త్రిపుర సందరీ దేవి విశిష్టత

హిందూ పురాణాల ప్రకారం త్రిపుర సుందరి అంటే ముల్లోకాలను పాలించే దేవత. పార్వతీ దేవి, గాయత్రి మాత, మహా కాళి, మహాలక్ష్మీ, పరమేశ్వరి, మహా సరస్వతి, రాజరాజేశ్వరి, కనకదుర్గ, లలితాదేవి ఇలా ఎన్ని రూపాల్లో ఉన్నాను పరాశక్తి ఒక్కటే. ఈ శక్తిని ఆరాధించేందుకు మునులు నిర్ణయించిన కాలం అశ్విని మాసం. జగన్మాత ఉపాసనకు నిర్వహించే కార్యక్రమాలే శరన్నవరాత్రులుగా ప్రసిద్ధి చెందాయి. శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ఎరుపు, కేసరి రంగు వస్త్రాలతో అలంకరించి భక్తి శ్రద్దలతో పూజాధికాలను నిర్వహించి దద్దోజనం, గారెలు నైవేద్యంగా సమర్పిస్తారు. లలిత సహస్ర నామాలను పఠించిన వారికి దీర్ఘాయువు, వంశాభివృద్ధి, కోటి జన్మల పాపం తొలగిపోతుందని పురాణాల్లో హయగ్రీవుడు వివరించాడు. లోకాలను మించిన అతిలోక లావణ్యంతో లాస్యం చేసే లలనామణి లోకోత్తర లావణ్య భావం, చిన్మయ చైతన్యం, ఆనందాతిరేకంతో లలితాంబ చేసే లాస్యలీలలకు లలాటం, లలనాస్థలి. ప్రతి స్త్రీమూర్తిని తల్లిగా భావించగలిగితే లలితాంబ కరుణ అనుభవంలోకి వస్తుంది. నవరాత్రుల్లో లలిత త్రిపుర సుందరీ దేవిని పూజిస్తే సకల పాపాలు తొలగిపోతాయని, అమ్మవారి ఆశీస్సులతో తమ జీవితంలో సుఖశాంతులు, సంపద, ఐశ్వర్యం లభిస్తాయని విశ్వాసం. దేవీ భాగవతంలో త్రిమూర్తుల కంటే పరాశక్తికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. లక్ష్మీ, సరస్వతీ దేవిలు ఇరువైపులా ఉండి వింజామరలు వీస్తుండగా శ్రీ చక్ర అధిష్టాన శక్తిగా కొలువు దీరుతుంది. కొన్ని ప్రాంతాల్లో లలితా దేవిని పరాశక్తిగా భావించి ఖడ్గమాలను కూడా పూజిస్తారు. ఆత్మ, మనసు, శరీరం అనేవి మూడు పురాలు. వీటినే త్రిపురాలు అంటారు. ఈ మూడు పురాలలో ఉండే రాక్షత్వం (త్రిపురాసురులు) తొలగిస్తే అమ్మ సౌందర్యం త్రిపుర సుందరిగా వెలసిల్లుతుంది. శబ్దం, స్పర్శ, రూపం, రసం, గంధం ఈ ఐదు ఇంద్రియాలను నడిపించే పంచతన్మాత్రలకు సమాహారమైన ఈ తల్లి తత్వాన్ని ఉపాసిస్తే మన శరీరంలోని అన్ని భాగాలకు అనంతమైన శక్తి చేకూరి మనల్ని పరిపూర్ణంగా మారుస్తుంది. అందుకే ఈ తత్వాన్ని తెలుసుకుని నవరాత్రుల్లో ఉపాసించాలని పండితులు సూచిస్తున్నారు.



**రవికుమార్ సంతోజు**
**బడంగ్ పేట్. రంగారెడ్డి (జిల్లా)**

## పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా జడ్జి రత్న పద్మావతి

**- 3214 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు**



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి తేదీ 2025 సెప్టెంబర్ 13 శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 3214 కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ వారిని జిల్లా జడ్జి రత్న పద్మావతి అబినందించారు ఈ రోజు జిల్లా కోర్టు ప్రాంగణం లో ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు.

గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని జిల్లా జడ్జి రత్న పద్మావతి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్. అదనపు జిల్లా జడ్జి నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ , శ్రీనిజ కొహిర్కార్, మేజిస్ట్రేట్, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు,జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీస్ జర్నలిస్టు ఫ్రంట్ సభ్యుడిని
# పరామర్శించిన నాయకులు

ఆలేరు, : యాదాద్రి జిల్లా బోనగిరిలో బుధవారం, మైనార్టీస్ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనారోగ్యంతో పల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మున్సిఫ్ ఉర్దూ దినపత్రిక పాత్రికేయుడు, ఎంజెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ సలాఉద్దీన్‌ను నాయకులు పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సుజావుద్దీన్, గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియబాని, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాష, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, కోశాధికారి బైరపాక సీరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# లెవల్ మోసలకు చెక్

నిజామాబాద్ : నిజామాబాద్ సిసిఎస్ పోలీసులు మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. నిజామాబాద్ కేంద్రంగా ముంబాయి, పుణే, ఢిల్లీ, గుజరాత్, హైదరాబాద్ నగరాలవారిని తక్కువ పెట్టుబడితో మోసం చేస్తున్నారని సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి తెలిపారు. ఇందల్వాయి మండలం ప్రభుత్వ ఉపాధ్యాయుడిని లక్షల్లో మోసం చేసి, క్రిప్టో కరెన్సీ, కన్‌స్ట్రక్షన్ కంపెనీలలో పెట్టుబడుల బాండ్లు రాసిచ్చారు. దాదాపు 120 మంది నుంచి రూ. 8 కోట్ల వరకు వసూలు చేసినట్లు సమాచారం. గొలుసుకట్టు పద్ధతిలో నమ్మి పెట్టుబడులు సేకరించారు.

## అర్ధరాత్రి పోలీసుల తనిఖీల్లో....
# బంగారం పట్టివేత

నిజామాబాద్: నిజామాబాద్‌లో అర్ధరాత్రి తర్వాత పోలీసులు భారీగా బంగారం తరలిస్తున్నారన్న సమాచారంతో కంఠేశ్వర్ ప్రాంతంలో సోదాలు నిర్వహించారు.

ఒక కారులో మహారాష్ట్రలోని నాందేడ్? నుంచి నిజామాబాద్ మీదుగా ఆర్మూర్‌కు అక్రమంగా తరలిస్తున్న కిలో బంగారం పట్టుకున్నారు. కారులోని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, మూడో టౌన్? పోలీసులకు అప్పగించారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన బంగారం విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులు ఆర్మూర్?కు చెందినవారని గుర్తించారు.

## నవరాత్రి ఉత్సవాల గ్రామ సేవలో విప్ ఆది హాజరు - ప్రత్యేక పూజలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజైన బుధవారం, ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారి దర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయ అర్చకులు, వేదపండితులు స్వాగతించిన అనంతరం,శ్రీ లక్ష్మీ గణపతి, స్వామివారి పూజా కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించబడ్డాయి. చంద్రఘంట అలంకారంలో ఉన్న అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా గ్రామ సేవా కార్యక్రమం ఆలయ అంతరాలయంలో నిర్వహించబడగా,విప్ ఆది శ్రీనివాస్ ఈ సేవా కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

## నేటి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

- బీజేపీ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- బీజేపీ పురోగతిని ఓర్వలేని కొందరు ఫ్లెక్సీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు
- బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు : కట్కం శ్రీనివాస్



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలో నేడు గురువారం నిర్వహించనున్న "రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్" (ఆర్ఎస్ఎస్)శతాబ్ది ఉత్సవాలను హిందూ బాంధవులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని బీజేపీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కోరారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపించి నూరేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే శతాబ్ది ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం భాజపా పట్టణ ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ, "బీజేపీ పట్టణంలో ఎదగడాన్ని నిరోధించడానికి కొందరు ఫ్లెక్సీ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. మోడీ పుట్టినరోజు సందర్భంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ,ప్రస్తుతం ప్రతాప రామకృష్ణ బ్యానర్ చింపేసిన ఘటన కూడా వివాదానికి తెర లేపుతున్న కొందరి అసమర్థత" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిన్నింటి హన్మాండ్లు,బిల్ల కృష్ణ, హరి, మహాంకాళి శ్రీను, మామిండ్ల లక్ష్మీరాజం, జవ్వాజి శేఖర్,మెరుగు లక్ష్మణ్,వాసం మల్లేశం,గుంటి కనకయ్య,అన్నం నర్సయ్య, నేరెళ్ల సాయి,గుడిసె మనోజ్, రేగుల శ్రీకాంత్,జడల నర్సయ్య,లాల శేఖర్, సిరివేరి బాబు, గంగరాజు తదితర భాజపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఎమ్మార్వో, సబ్ రిజిస్టర్ కు వినతి

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 145 సర్వే నెంబర్లని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ ఎమ్మార్వో భూపాల్, సబ్ రిజిస్టార్ కు సిపిఎం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా సిపిఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ మేడ్చల్ గ్రామంలోని సర్వే నంబర్ 145 లో ప్రభుత్వ స్థలం ఉందని, ఈ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి అమాయకులకు అమ్మి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కాపాడటం కోసం సర్వే చేసి వెంటనే హద్దులను నిర్ణయించాలని డిమాండ్ చేశారు.గత ఎమ్మార్వో ఈ స్థలాన్ని సర్వే చేసి బౌండరీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలము అని 2 బోర్డులను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఒక బోర్డు మాత్రమే మిగిలి ఉందని, వెంటనే ఇది ప్రభుత్వ స్థలం అని చెప్పడం కోసం నోటీసు బోర్డులను ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని వివరించారు.అలాగే ఈ స్థలాన్ని కొంతమంది చదును చేసి 200, 300 గజాల లెక్క అమ్ముతున్నారని వారిపైన వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ మండల నాయకులు కొమురయ్య, నర్సింగ్ రావ్, పూజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## గౌలిడొడ్డి గ్రామంలో వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు



**శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గౌలిడొడ్డి గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అర్చనీయమైన వైభవంతో కొనసాగుతున్నాయి. పోచమ్మ%-%ఎల్లమ్మ దేవాలయంలో మూడవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి ఆహ్లాదపరిచారు.అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూలతో, దీపాలతో కళకళలాడిన ఆలయం భక్తుల రాకతో సందడిగా మారింది.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలతో అమ్మవారిని భక్తులు దర్శించుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# వెయ్యి గుడులు కాదు వెయ్యి బడులు తెరవండి

- రాజ్యాంగ రద్దుకు ఆర్ ఎస్ ఎస్, బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రతిఘటించండి
- బతుకమ్మ, దసరా పండుగలలో కులవివక్షను సహించం
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు




**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో దళిత వాడల్లో వెయ్యి దేవాలయాల నిర్ణయం కంటే, వెయ్యి విద్యాలయాలు, హాస్పిటల్ నిర్మించేందుకు కృషి చేయాలని అప్పుడే సమాజం ఎదుర్కొంటున్న రుగ్మతలను రూపుమాపడానికి దోహద పడుతుందని, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు అన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి రాజ్యాంగ రద్దుకు చేస్తున్న కుట్రలను యువతరం ప్రతిఘటించాలని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో కెవిపిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో మహాసభలు ప్రారంభించి మాట్లాడారు. ఈ మహాసభలకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన స్కై లాబ్ బాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ హిందుత్వ నియంతృత్వ ఎజెండా అమలును కార్మిక, కర్షక శక్తులతో కలిసి సామాజిక శక్తులు అడ్డుకోవాలని చెప్పారు. సనాతన ధర్మం ముసుగులో మనువాద భావజాలాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ శక్తులు పథకం ప్రకారం ముందుకు తీసుకొస్తుందని అన్నారు. ఈ విధానాన్ని సామాజిక శక్తులు అడ్డుకోవాలని అన్నారు. బిజెపి తన రాజ్యాంగ వ్యతిరేక స్వభావాన్ని పార్లమెంట్ సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు దేశం మరువదన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి ఆహార సబ్సిడీకి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పూర్తిస్థాయిలో నీదులకోత విధించి అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసిందని విమర్శించారు. బిజెపి విధానాలపై దేశవ్యాప్త పోరాటానికి కెవిపిఎస్ సామాజిక శక్తులను కలుపుకొని పోరాడుతుందని తెలిపారు. బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలలో కుల వివక్ష అంటరానితనం కొనసాగితే సహించేది లేదన్నారు. పండగలు ఉత్సవాలన్నీ ప్రజలు సమైక్యంగా జరుపుకోవాలని చెప్పారు సామాజిక మాధ్యమాలలో మహనీయుల లక్ష్యాలు ఆశయాలను కుల నిర్మూలన లక్ష్యాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు . కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం , జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేయించి అంటరానితనం కుల వివక్షత నిర్మూల కోసం కేవీపీఎస్ నిర్విరమమైనా పోరాటం చేసిందని తెలిపారు. కులంతార వివాహాల జంటల పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు రావాల్సిన పరిహారంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. తక్షణమే అట్రాసిటీ బాధితులకు రావాల్సిన పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి విమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, గన్నేరపు నర్సయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు రమేష్ చంద్ర, సూరం పద్మ, మిట్టపెల్లి రాజమల్లు ఎం ప్రతాప్ కుమార్ నరేష్ నరేందర్ అనూక్ దుర్గాప్రసాద్ వినయ్ నరేందర్ సురేష్ ,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల ప్రారంభంలో ప్రోటోకాల్ పాటించాలి

- నియోజకవర్గ ఇన్చార్జిలదే ఆధిపత్యం ఎమ్మెల్యేకు దక్కని ఫోటో కాల్ తో కూడిన గౌరవం - పట్టించుకోని అధికారులు చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- కాంగ్రెస్ పాలన నుండే మొదలైన వింత ఆచారం - అభివృద్ధి పనుల ప్రారంభం విషయంలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు ఉండవా.?








**నాగారం(ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లాలోని ఉప్పల్ నియోజకవర్గం, మేడ్చల్ నియోజకవర్గాలలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు మందముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్ లు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ బిజెపి నేత నాగారం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ఆరోపించారు. మీడియా ముఖంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన అంటూ గొప్పోలు చెప్పుకుంటూ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యే ఎన్నికలలో ఓడిపోయిన నియోజకవర్గ ఇన్చార్జిల్లో ఉప్పల్ నియోజకవర్గం మందముల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి వజ్రాష్ యాదవ్ లు అభివృద్ధి పనుల ప్రారంభంలో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఇలాంటి వింత ఆచారం మొదలైందని స్థానికంగా ఉన్నటువంటి నాయకులకు స్థానిక ఎమ్మెల్యేకు ఎలాంటి సమాచారం లేకుండా అభివృద్ధి పనుల ప్రారంభంలు కొనసాగుతున్నాయని దీనిపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడు లేని ఆచారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి వింత ఆచారం మొదలైందని ఇన్చార్జిలకు ఎలాంటి అధికారాలు ఉంటాయని ఆయన అంటూ స్థానిక ఎమ్మెల్యేకు, స్థానిక పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ ఇలాంటి వింత ఆచారం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఇలాంటి ఆచారం కొనసాగిస్తే రాబోయే ఎన్నికలలో మరో ప్రభుత్వం ఏర్పడినప్పుడు అలాంటి ఆచారమే కొనసాగుతుందని ఇలాంటి ఆచారానికి జిల్లా కలెక్టర్లు చొరవ చూపి ప్రోటోకాల్ పద్ధతిని పాటించాలని ఆయన అన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా అభివృద్ధి పనులు ప్రారంభం చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానిక ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఆయన ధ్వజమేత్తరు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పులను సరిదిద్దుకుంటూ ప్రోటోకాల్ పద్ధతిని పాటించాలంటూ ఆయన జిల్లా ఉన్నతాధికారులను కోరారు.

# బిహెచ్ఎల్ కనకదుర్గ ఆలయంలో చిన్నారుల నృత్య ప్రదర్శన






**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** నల్లగండ్ల హుడా లేఅవుట్ పరిధిలోని కూచిపూడి నృత్య అకాడమీ వారు బిహెచ్ఎల్ టౌన్‌షిప్‌లో శ్రీ కనకదుర్గ దేవి ఆలయం ఆధ్వర్యంలో ఘనంగా కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ప్రముఖ నృత్య గురువు షణ్ముఖి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ నృత్య ప్రదర్శనలో చిన్నారులు ఆకట్టుకునే ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు.ఈ కార్యక్రమంలో కోస్గి సాన్వి ముదిరాజ్ , కోస్గి వేదాంకిత ముదిరాజ్ , జాహ్నవి ముదిరాజ్, ది సాన్వి, అనగా, పూర్ణచంద్రిక, కియారా, దీక్ష, తన్వి తదితర బాలనర్తకులు సాంప్రదాయ కూచిపూడి నృత్యానికి వన్నె తెచ్చారు. సంప్రదాయ నృత్య కసరత్తులు, అద్భుతమైన భావ వ్యక్తీకరణలతో చిన్నారులు తమ ప్రతిభను చాటుకొని అభినందనలు అందుకున్నారు.అమ్మవారి సన్నిధిలో జరిగిన ఈ నృత్య ప్రదర్శనకు స్థానిక భక్తులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్న నృత్య కళాకారులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు.గురువు షణ్ముఖి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ నృత్యాలు యువతలో కళాసంపదను నిలబెడతాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులు వెలువడేలా కృషి చేస్తామని తెలిపారు.

# మార్కెట్ యార్డ్ స్థల పరిశీలన చేసిన అధికారులు

**ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్)** గిద్ద చెరువు పక్కన మార్కెట్ యార్డు స్థలం కోసం అధికారులు పరిశీలన చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఇరిగేషన్ ఏఈ భాస్కర్ రెడ్డి, డిఐ రత్నం, రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ రమేష్ అధికారులతో స్థలాన్ని పరిశీలించారు. కూరగాయల మార్కెట్ తో పాటు మాంసం, చేపల అమ్మకాల కోసం ఈ మార్కెట్ యార్డును పరిశీలించారు. బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మార్కెట్ యార్డ్ కోసం ప్రతిపాదనలు అందించారు. ప్రతి శుక్రవారం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండు ప్రాంతంలో మార్కెట్ నడుస్తుండడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు ప్రజల అభ్యర్థన మేరకు తాహశీల్దార్ సుజాత స్థల పరిశీలన చేసి కలెక్టర్ కు నివేదికను అందించారు. నివేదిక ఆధారంగా మార్కెట్ యార్డు కోసం స్థలాన్ని అధికారులు పరిశీలించడం జరిగిందన్నారు. పరిశీలనలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మేండే శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, నాయకులు పందిర్ల శ్రీనివాస్, అనవేని రవి తదితరులు పాల్గొన్నారు.



# సుజిత్ నమ్మకం ఖరీదు వందల కోట్లు



దశాబ్దంపైగానే అనుభవమున్నా ఇప్పటిదాకా కేవలం మూడు సినిమాలతో క్రేజ్ సంపాదించడం ఒక్క దర్శకుడు సుజిత్ కు మాత్రమే దక్కిన అదృష్టం. రన్ రాజా రన్ ఎంత సూపర్ హిట్ అయినా అదేమీ ప్యాన్ ఇండియా స్థాయిలో రీచ్ కాలేదు. అయినా సరే యువి క్రియేషన్స్, ప్రభాస్ జంటగా తనను నమ్మి సాహో అవకాశాన్ని ఇచ్చాయి. టెక్నికల్ గా ఋజువు చేసుకున్నా కమర్షియల్ గా దాని ఫలితం నిరాశ పరిచిన మాట వాస్తవం. ఆ తర్వాత ఏళ్ళ తరబడి ఎదురు చూపులకు దక్కిన వరంగా పవన్ కళ్యాణ్ గ్రీన్ సిగ్నల్ దొరికింది. చిరంజీవి గాడ్ ఫాదర్ ఆఫర్ వచ్చినా సుజిత్ వద్దనుకోవడానికి కారణం అది రీమేక్ కావడమే. ఇప్పుడు సుజిత్ జీవితంలోనే అతి ముఖ్యమైన దశ వచ్చింది. తన ట్రాక్ రికార్డుతో సంబంధం లేకుండా ఓజి మీద విపరీతమైన హైప్ వచ్చింది. దీనికి కారణం కేవలం పవన్ కళ్యాణ్ అని చెప్పలేం. ఎందుకంటే ఇంత హైప్ హరిహర వీరమల్లు, బ్రో, భీమ్లా నాయక్, వకీల్ సాబ్ కు రాలేదు. కానీ ఓజికి మాత్రమే ఎందుకు కనిపిస్తోందంటే సుజిత్ ఓజి అనే పేరుని బ్రాండ్ గా మార్చి దాని మీద సృష్టించిన నమ్మకం. గతంలో పవన్ పంజాలో గ్యాంగ్ స్టర్ గా నటించినప్పటికీ అంతకు మించిన ఇంటెన్స్ డ్రామా ఓజిలో చూపించబోతున్నాననే హామీ అనౌన్స్ మెంట్ పోస్టర్ నుంచి ఇస్తూనే వచ్చాడు. ఇక టీజర్ ఒక మినీ సునామిలాగా దూసుకుపోయింది. ఇక చివరి ఘట్టంలో అడుగుపెట్టబోతున్న సమయంలో అంచనాలు ఆకాశాన్ని దాటుతున్నాయి. సుజిత్ కు రాజమౌళి, త్రివిక్రమ్, సుకుమార్ లాగా వందల కోట్ల లాభాలు తెచ్చిపెట్టిన సినిమాలు లేవు. కేవలం ఒక హిట్టు ఒక ఫ్లాపు ఉన్నాయి.

# 'సొగసు చూడతరమా..'

సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'మల్లికా గంధ' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇది సిద్ధూ, రాశీ ఖన్నా అలరించిన క్లాసిక్ లవ్ నెంబర్. కాగా, సిద్దు, శ్రీనిధి శెట్టి నటించిన సెకండ్ సింగిల్ 'సొగసు చూడతరమా..'ను హీరోయిన్ నయనతార మంగళవారం లాంచ్ చేశారు. స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు. సాయంత్రం ముగిసే సమయానికి సిద్ధూ బయలుదేరడానికి సిద్ధమవు తుండగా, శ్రీనిధి తన వాచ్ సమయాన్ని రీసెట్ చేస్తుంది, ఆమె ఇంకా వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా లేదని చూపించే సైన్ ఇది. ఈ ట్రాక్‌తో తమన్ మరో అద్భుతమైన కంపోజిషన్ అందించాడు. బాస్‌లైన్, డ్రమ్‌బీట్, ట్రంపెట్ పాటకు రెట్రో వైబ్‌ను ఇచ్చింది. కార్తీక్ వోకల్స్ పాటకు డెప్త్, ఎమోషన్‌ని యాడ్ చేసింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ అమ్మాయి పట్ల సిద్ధు ఎమోషన్స్‌ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ సాంగ్‌కు మరింత బ్యూటీని యాడ్ చేశాయి. సిద్ధు, శ్రీనిధి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. సిద్ధు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ ఆకట్టుకుంటున్నాయి. వైరల్ ట్యూన్, అద్భుతమైన విజువల్స్‌తో ఈ పాట నేరుగా మ్యూజిక్ చార్ట్‌లలో టాప్‌లోకి వెళ్ళింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ కావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి.





# ఆ మాట నేనెప్పుడూ అనలేదు..

మలయాళ యంగ్ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్ ఇటీవల 'కొత్త లోకా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు కళ్యాణి మొట్టమొదటి ఫీమేల్ సూపర్ హీరోగా పేరు దక్కించుకుంది. అలాగే భారీ కలెక్షన్లు రాబడుతూ థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. కళ్యాణి ప్రియదర్శన్ వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ పలు కామెంట్స్ చేస్తోంది. ఇక ఇటీవల ఆమె "ఎంతో ఆస్తి ఉన్నప్పటికీ జీవితం విలువ తెలియాలన్న ఉద్దేశ్యంతో మా తల్లిదండ్రులు తనను తన తమ్ముడిని చిన్నతనంలో వియత్నాంలోని ఓ అనాథాశ్రమంలో ఉంచారని.. అక్కడ అనాథ పిల్లలతో కలిసి ఉంటూ వాళ్లు తినే ఆహారమే తిన్నామని అనడం గమనార్హం. నేలపైనే పడుకున్నాం. ఆ అనుభవం జీవితం విలువ ఏంటో నేర్పించింది అని చెప్పుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఈ విషయం కాస్త కళ్యాణి ప్రియదర్శన్ కంట పడటంతో ఈ అమ్మడు స్పందించి ట్విస్ట్ ఇచ్చింది. ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక విజ్ఞప్తి చేసింది. "ఈ మాట నేనెప్పుడూ అనలేదు. దయచేసి ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ఆపండి. అసలు నేను అన్నానా లేదా? అనే విషయం తెలుసుకోకుండా తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు. ఇవన్నీ ఫేక్ నమ్మకండి. దయచేసి మీడియా వారు వార్తలు రాసేముందు నిజమా కాదా? అని ధృవీకరించుకోండి. ఈ తప్పుడు వార్తల వల్ల నా కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు" అని చెప్పుకొచ్చింది.

# 7 వేలకు పైగా థియేటర్లలో రిలీజ్



చాప్టర్ 1: సినిమా చిత్రీకరణ సమయంలో నేను నాలుగు సార్లు చనిపోయేవాడిని. ఆ దేవుడి ఆశీస్సులు ఉండటం వల్లే బతికాను. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి పని చేశారు. తమ సొంత సినిమాలా భావించారు. అందుకే సినిమా అద్భుతంగా వచ్చింది' అని 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో హీరో రిషబ్ శెట్టి అన్నారు. 'కాంతార' సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న 'కాంతార: చాప్టర్ 1' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్ర ట్రైలర్‌ని తెలుగులో హీరో ప్రభాస్ లాంచ్ చేశారు. అలాగే ఇతర భాషల్లో ఆయా భాషల్లో స్టార్ హీరోలైన హృతిక్ రోషన్, పృథ్వి రాజ్ సుకుమారన్, శివ కార్తికేయన్ లాంచ్ చేశారు. విజువల్ వండర్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులను కాంతారా ప్రపంచంలోకి ట్రైలర్ తీసుకెళ్ళి, అనేక రికార్డులు సృష్టిస్తోంది. 24 గంటల వ్యవధిలో ఈ ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 107 మిలియన్ డిజిటల్ వ్యూస్‌తో పాటు 3.4 మిలియన్ లైక్స్ సాధించి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో రిషబ్ శెట్టి సరసన యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించనుంది. గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడిగా రిషబ్ శెట్టి ఒక దృశ్య కావ్యంలా తీర్చిదిద్దుతున్నారు. దసరా కానుకగా ఈ చిత్రం అక్టోబర్ 2న కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7 వేలకు పైగా స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కర్ణాటక పోస్టల్ సర్కిల్ భాగస్వామ్యంతో 'కాంతార'థీమ్‌తో చిత్ర బృందం స్పెషల్ కవర్‌ను తీసుకొచ్చింది. 'స్పిరిట్ ఆఫ్ కర్ణాటకలో భాగంగా భూతకోల నేపథ్యంలో రెండు పోస్టల్ కార్డులను అందుబాటులోకి తెచ్చాం. ఇది ఆధ్యాత్మికతను, జానపదాన్ని, సంస్కృతిని ఏకం చేస్తుంది. హొంబలే ఫిల్మ్స్ సహకారంతో కర్ణాటక పోస్ట్ సర్కిల్ ఈ కార్డులను విడుదల చేసింది. 'కాంతార' ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ ప్రేక్షకులకు తెలియజేస్తుంది. ఈ కథలన్నీ రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తాయి' అని ఇండియా పోస్ట్ తెలిపింది.


# నా పాత్ర పవర్‌ఫుల్‌గా ఉంటుంది

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సుజిత్ దర్శకత్వంలో వస్తున్న 'ఓజీ'సినిమా దసరా కానుకగా సెప్టెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా కనిపించారు. పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది. ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రియా రెడ్డి 'ఓజీ' చిత్రంపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా పాత్రలో భావోద్వేగాలతో పాటు శక్తి కలిసి చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. ముఖ్యంగా ఈ సినిమాలో నేను మేకప్ వేసుకోకుండా నటించాను. రియలిస్టిక్‌గా కనిపించాలని కోరుకోవడంతో నేను కూడా అంగీకరించాను. పవన్ కళ్యాణ్ గారు షూటింగ్‌లో ఎక్కువగా మాట్లాడరు. రాజకీయ పనులు పక్కనపెట్టి వస్తారు కాబట్టి నేను కూడా ఆయనతో మాట్లాడాలని ఇబ్బంది పెట్టకుండా నా పని నేను చేసుకున్నాను. సెట్‌లో మేము సినిమాకి సంబంధించిన విషయాలు మాత్రమే చర్చించుకున్నాం. పవర్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం మంచి అనుభవం చాలా సంతోషంగా ఉంది. తప్పకుండా 'ఓజీ' చిత్రాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అందరిలో ఆమె పాత్రపై క్యూరియాసిటీ పెరిగిపోయింది.



# మిరాయ్ టీం సంచలన నిర్ణయం

పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త. 'పవర్ స్టార్' నటించిన 'ఓజీ' సినిమా విడుదల నేపథ్యంలో, తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా నిర్మాణ బృందం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న 'మిరాయ్' సినిమాను గురువారం నాడు ప్రదర్శించకుండా, ఆ స్క్రీన్లను పవన్ కళ్యాణ్ 'ఓజీ' సినిమాకు కేటాయించారు. ఇది తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీకి ఉదాహరణగా నిలుస్తోంది. సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్', ఇప్పటికీ అనేక థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా ఇప్పటికే రూ. 150 కోట్ల మార్క్‌ను దాటే దిశగా సాగుతోంది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' విడుదల రోజు అయిన గురువారం నాడు, తమ సినిమాను ప్రదర్శించకుండా అన్ని థియేటర్ల స్క్రీన్లను 'ఓజీ' సినిమాకు కేటాయించాలని 'మిరాయ్' టీం నిర్ణయించుకుంది. శుక్రవారం నుంచి యథావిధిగా 'మిరాయ్' ప్రదర్శనలు కొనసాగుతాయి. పవన్ కళ్యాణ్ మీద గౌరవంతో తీసుకున్న ఈ నిర్ణయంపై 'మిరాయ్' టీంకు సినీ వర్గాల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా, పెద్ద సినిమాలు విడుదలైనప్పుడు చిన్న సినిమాల ప్రదర్శనలు నిలిచిపోవడం సహజం. కానీ, మంచి వసూళ్లు సాధిస్తున్న ఒక సినిమా స్వచ్ఛందంగా మరో సినిమా కోసం వైదొలగడం ఒక అరుదైన, ప్రశంసనీయమైన చర్య. ఇది సినిమా పరిశ్రమలో మంచి వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'మిరాయ్' సినిమా విజయవంతంగా నడుస్తున్న ఈ సమయంలో, ప్రేక్షకులను మరింత ఆకట్టుకోవడానికి ఇటీవలే 'వైబ్ ఉంది' అనే పాటను కూడా సినిమాలో జతచేశారు. ఈ కొత్త పాటతో సినిమాకు మరింత బలం చేకూరిందని చెప్పవచ్చు.




# కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై స్టే

రూ.200లకే సినిమా టికెట్ ధరలు ఉండాలనే విషయంలో కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై 'కాంతార' (హొంబలే ఫిలింస్) సినిమా నిర్మాతలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కర్ణాటక హైకోర్టు స్టే విధించింది. ఈ పిటీషన్ మంగళవారం విచారణకు రాగా తదుపరి విచారణ జరిపి తుది తీర్పు వచ్చేవరకూ టికెట్ ధరల పరిమితిని అమలు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.200గా మాత్రమే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై 'కాంతార' సినిమా నిర్మాతలు కోర్టుకెక్కారు. ప్రభుత్వం నిర్ణయించిన కొత్త నిబంధనల వలన కాంతర వంటి పెద్ద బడ్జెట్ సినిమాలతో పాటు, మల్టీప్లెక్స్‌లలో అధిక ధరలు ఉండే సినిమాలను విడుదల చేయడం కష్టమవుతుందని దానివల్ల ఆదాయం తగ్గి మొత్తం సినీ పరిశ్రమపై చెడు ప్రభావం పడుతుందని హొంబలే ఫిల్మ్స్ వాదించింది. 'కాంతార: చాప్టర్ 1' కాంతారకు ప్రీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా అక్టోబర్ రెండోతేదీన విడుదల కానుంది. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. రుక్మిణి వసంత్ కథానాయిక. 'నో స్మోకింగ్, నో ఆల్కహాల్, నో మీట్ అనే పోస్టర్‌ని చూసి నేను షాక్ అయ్యాను.



## రాజన్న గుడి గోశాలకు విద్యుత్ వీధి దీపాల విరాళం



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి హైదరాబాద్ వాస్తవ్యులు విద్యుత్ వీధి దీపాలను విరాళం అందించారు.హైదరాబాద్ సరూర్‌నగర్ కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ సంస్థ సుమన్ శర్మ బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవికు 10 విద్యుత్ వీధి దీపాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ కూడా హాజరయ్యారు.వీరుల విరాళం ఆలయ పరిసరాలను మరింత ప్రకాశవంతంగా మార్చి భక్తులకు సౌకర్యాన్ని కల్పిస్తుంది.

## రాజన్నాలయంలో మూడో రోజు నవరాత్రి ఉత్సవాలు - ఘనంగా పూజలు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం విశిష్ట పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అమ్మవారు రాజేశ్వరి దేవి చంద్రఘంట అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవాల్లో శ్రీ లక్ష్మీ గణపతి స్వామికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం,రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి మహాభిషేకం, షష్ఠి ఉపచార పూజలు జరిగాయి. అలాగే గాయత్రీ హెూమం,పరివార దేవతల ఆరాధన, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు కూడా నిర్వహించబడ్డాయి. సాయంత్రం వాహనసేవతో ఉత్సవాలు భక్తిశ్రద్ధతో కొనసాగుతున్నాయి.

## డా. యస్ కె ఘూయి బండారి అవార్డు పొందిన డా. కల్పన




**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** ఆబ్ స్టిక్స్, గైనకాలజీ లో వ్యాధి నివారణ అన్న అంశంలో గ్రామీణ ప్రాంతాలలో నివసించే మహిళలు సర్వికల్ (గర్భాశయ) క్యాన్సర్ ను గుర్తించడానికి అవసరమైన పాప్ స్మియర్ పరీక్ష కోసం ఇంటి వద్దనే స్వాబ్ సాంపిల్ ను తీసుకోవడం యొక్క ఆమోదయోగ్యత, సాధ్యాసాధ్యాలపై అందించిన పరిశోధనా పత్రానికి డా. కల్పన, హెఓడి, గైనకాలజీ విభాగం, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు ప్రఖ్యాత డా. యస్ కె ఘూయి బండారి అవార్డు అందుకొన్నారు. ప్రఖ్యాత రాయల్ కాలేజ్ ఆఫ్ ఆబ్ స్ట్రీషియన్స్, గైనకాలజిస్టు వారి ఆల్ ఇండియా కో ఆర్డినేషన్ కమిటి వారు నిర్వహించే 38 వ ఏఐసీసీ ఆర్సిఓజీ వార్షిక సదస్సు లో డా. కల్పన ప్రవేశ పెట్టిన ఈ పరిశోధనా పత్రానికి ఈ అవార్డు లభించింది.ఈ పరిశోదనా పత్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఇంటి వద్దనే చేయించుకొనే పరీక్షల నాణ్యత, వాటి వినియోగం, ఆ పరీక్షా శ్యాంపిల్ ఖచ్చితత్వం లాంటి పలు విషయాలను డా. కల్పన సోదోహారణంగా వివరించారు.

## జాతీయ స్థాయి త్రోబాల్ పోటీల్లో అవకాశం



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మ గూడా లోని సెంట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినులు ఎం. నేహనిస్కా, ఎం. హరినిలు జాతీయ స్థాయి 35వ జూనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ %–% 2025లో పాల్గొనడానికి ఎంపిక అయ్యారు. ఈ పోటీలు సెప్టెంబర్ 25 నుండి 27 వరకు బెంగళూరులోని నాలందా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్, దేవనహళ్లిలో జరగనున్నాయి. తెలంగాణ జట్టు సెప్టెంబర్ 23న హైదరాబాద్ నుండి బయలుదేరి, 27న తిరిగి రానుంది.ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి , డైరెక్టర్లు సరోజా రెడ్డి , అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. రామస్వామి రెడ్డి, పీఆర్‌వో రవి సుధాకర్ , శారీరక విద్యాశాఖాధిపతి డా. కె. వెంకటనారాయణ ఫిజికల్ డైరెక్టర్లు నేహనిస్కా, హరినిల విజయాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో సెంట్ పీటర్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నా రు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఈ కళాశాల గర్వకారణం అని పేర్కొన్నారు.కళాశాల కుటుంబం నేహనిస్కా, హరినిలు జాతీయ స్థాయిలో ప్రతిభ , మరింత ఎత్తులకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ఆరోగ్యమిత్ర కూర కవిత అకాల మరణం



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** గత 18 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ లో ఆరోగ్యమిత్రగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (సిరిసిల్ల)లో సేవలందించిన కూర కవిత అకాలమరణం చెందారు. ఆమె సేవలను స్మరించుకుని తోటి ఉద్యోగులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ రాజు, డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల టీం లీడర్ బండి తిరుపతి,ఏ వో కృష్ణ రెడ్డి,జిల్లా ఆరోగ్యమిత్రలు పాల్గొన్నారు.

## బంగారు పుస్తెలతాడు - సెల్‌ఫోన్ చోరీ

- కేసు నమోదు - దర్యాప్తు ప్రారంభం - చందుర్తి సబ్ ఇన్స్పెక్టర్ : జె. రమేష్




**చందుర్తి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో బంగారు పుస్తెలతాడు, సెల్‌ఫోన్ అపహరణ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గ్రామానికి చెందిన బైరగోని అనిత తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిలో ఉంటూ సెప్టెంబర్ 23న రాత్రి 11 గంటల సమయంలో టీవీ చూసి ఫోన్ పక్కన పెట్టి నిద్రపోయింది. తెల్లవారిన తర్వాత లేచి చూసే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉండగా, సెల్‌ఫోన్,పుస్తెలతాడు కనిపించకపోవడంతో ఎంత వెతికినా దొరకలేదు.ప్రతి రోజు ఉదయం 5 గంటలకు పొలం పనులకు వెళ్ళే తన భర్తను మరో సెల్‌ఫోన్ ద్వారా సంప్రదించగా, తాను బయలుదేరేటప్పుడు ఇంటి తలుపులు తెరిచి వెళ్ళానని తెలిపినట్లు బాధితురాలు వివరించారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి బంగారు పుస్తెలతాడు, సెల్‌ఫోన్ దొంగలించినట్లు అనుమానం వ్యక్తం చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ తెలిపారు.

## ప్రజల ఆరోగ్యం,సంక్షేమం ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- వేములవాడలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం,సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వేములవాడ పట్టణ పరిధిలో 39 మందికి రూ.13 లక్షల 21 వేల రూపాయల చెక్కులు, అర్బన్ మండల పరిధిలో 18 మందికి రూ.4 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్, రైతు రుణమాఫీ వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నదని గుర్తుచేశారు.ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఇప్పటి వరకు వేములవాడ నియోజకవర్గంలోనే రూ.20 కోట్లకు పైగా ఎల్‌ఓసీలు మంజూరు చేసినట్లు తెలిపారు. “గత పది సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేసినా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు 800 కోట్లకు పైగా సహాయ నిధి లబ్ధిదారులకు చేరడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం” అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుపై మోసం - డిఐఈఓ మౌనం - ఏ.ఐ.ఎఫ్.బి. నేతల ఆందోళన

- కరీంనగర్ లో అక్రమ కోచింగ్ సెంటర్లు - కఠిన చర్యల కోసం ఏ.ఐ.ఎఫ్.బి. డిమాండ్
- బాన్సల్, కోటా అకాడమీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- ఏ.ఐ.ఎఫ్.బి. కరీంనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి : బండారి శేఖర్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (%ూ×ఖీది%) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు కోమటి రెడ్డి, బండారి శేఖర్ మాట్లాడుతూ, నగరంలోని అనుమతి లేని బాన్సల్ కాలేజీ,కోటా అకాడమీపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటా అకాడమీ విద్యార్థుల నుండి లక్షల రూపాయల ఫీజులు తీసుకుని, బాన్సల్ కాలేజీ ఇంటర్మీడియట్ తరగతులను అక్రమంగా నిర్వహిస్తోంది. విద్యార్థుల హాజరు రికార్డులు, అడ్మిషన్ డేటా వేరే కళాశాలల పేర్లతో చూపిస్తూ బోధన అనుమతించబడని ప్రాంగణాల్లో జరుగుతోందన్నారు.ఏ.ఐ.ఎఫ్.బి నేతలు ఈ పరిస్థితిని “స్పష్టమైన మోసం” అని పేర్కొన్నారు. డీఐఈఓ (%ఐ×జు%) అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఉండటం, భవిష్యత్తు విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపేలా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.బన్సల్ అకాడమీ, ఇతర అక్రమ కోచింగ్ సెంటర్లపై వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే డీఐఈఓ నిర్లక్ష్యం వెనుక ఉన్న లాబీపై కూడా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు.

## అక్టోబర్26 న మహాసభతో ఏఐటీయూసీ కార్యాచరణ ప్రారంభం

- కార్మికుల హక్కుల కోసం మహా సభలకు పిలుపు
- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గం, కౌన్సిల్ సమావేశం బుధవారం జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు ఆధ్వర్యంలో జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి మంద. సుదర్శన్, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు మాట్లాడుతూ అక్టోబర్ 26 న వేములవాడలోని గుమ్మి. పుల్లయ్య భవన్లో జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభకు ముందు అన్ని అనుబంధ ప్రజా సంఘాల మహాసభలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ కార్మికులు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పండుగల సమయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు విడుదల చేయడంతో పాటు, గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, హెల్త్‌కార్డులు, ప్రమాదభీమా,కనీస వేతనం రూ.26,000, జిపి వాహనాలకు ఇన్సూరెన్స్, భవన నిర్మాణ కార్మికులకు ప్రసూతికి రూ.50,000, పెళ్లికి రూ.1 లక్ష, కనీస పెన్షన్ రూ.6,000 అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు పంతం రవి,మిడ్‌డే మీల్స్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మన్, భీడి సంఘం అధ్యక్షులు కే.వి. అనసూర్య, గ్రామపంచాయతీ జిల్లా కన్వీనర్ దుద్రపల్లి రవీందర్,హమాలి సంఘం నాయకులు బచ్చుపల్లి శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పండుగ పోచమల్లుతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఓటు చోరీని అడ్డుకునే దిశగా యువజన కాంగ్రెస్ పోరాటం

- బీజేపీ మోసాలను ప్రజల ముందు బహిర్గతం చేస్తాం
- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్
- రుద్రవరం గ్రామంలో ఓటర్ల జాబితా పరిశీలన



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ ఆదేశాల మేరకు, అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి ఆధ్వర్యంలో రుద్రవరం గ్రామంలో బుధవారం “ఓటు చోరీ” కార్యక్రమం నిర్వహించారు.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలతో,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మార్గదర్శకత్వంలో, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అర్బన్ మండలంలోని 211, 212 బూత్‌లలో గడపగడపకు వెళ్లి ఓటర్ల జాబితాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మరణించిన ఓటర్ల పేర్లు, రెండుసార్లు నమోదైన వారు, ఇంటి నెంబర్ లేని ఓట్లు, తప్పు ఓటర్ నంబర్లను గుర్తించి రికార్డు చేశారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ “బీజేపీ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హరించే ప్రయత్నాలు చేస్తోంది. ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలను బయటపెట్టి, ప్రజలకు నిజాలు తెలియజేయడం మా బాధ్యత. ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని కొనసాగించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం చేస్తుంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లి కనకన్న, మాజీ సర్పంచ్ ఉరడి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కట్ట శ్రీనివాస్, కట్ట గణేష్,ఎస్కిల్ల లచ్చన్న, వార్డు సభ్యులు, అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నాగమురళి, వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి, కో-ఆర్డినేటర్లు కాసర్ల భాస్కర్,గాలిపెల్లి బాబు,పిల్లి ప్రసన్న,గాలిపెల్లి శ్రీధర్ కుమార్, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, సందెల శశికుమార్, అనిల్, నవీన్, అశోక్, ఆదర్, వినీత్, రఘు, భాను, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘాన్ని బలోపేతం చేసేందుకు సభ్యత్వాలు దోహదపడుతాయి

- వేములవాడ పట్టణ మున్నూరుకాపు సంఘం ప్రధానకార్యదర్శి : సోమినేని మహేష్
- వేములవాడలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వాల నమోదుకు శ్రీకారం



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు ప్రక్రియ మొదలై, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మున్నూరు కాపు కుల బాంధవులలో పలువురు డాక్టర్లు,వ్యాపారవేత్తలు, ఉద్యోగస్తులు సభ్యత్వాలు పొందారు. ముఖ్యంగా డాక్టర్ నామాల ప్రదీప్,డాక్టర్ కోయినేని రాజేంద్ర,డాక్టర్ అయితం పరశురాం,డాక్టర్ మట్లపల్లి మహేంద్ర,నామాల ప్రసాద్,నామాల ప్రశాంత్, నామాల ప్రణీత్,కోయినేని హరిప్రసాద్, కోయినేని శివశంకర్,నంది రమేష్, నందిగోవర్ధన్,తొగరి సాయికుమార్,నరిగె శ్రీనివాస్,తదితర అనేక మంది సభ్యత్వం పొందారు. ఒక్కొక్కరి సభ్యత్వ రుసుము రూ. 25 వేలు గా నిర్ణయించారు.ఈ సందర్భంగా పట్టణ మున్నూరుకాపు సంఘం ప్రధానకార్యదర్శి సోమినేని మహేష్ మాట్లాడుతూ వేములవాడ మున్నూరు కాపు సంఘంలో సభ్యత్వాలు నమోదు చేసుకోవాలనుకునేవారు ఎల్లప్పుడూ సంప్రదించవచ్చుని, ఈ సభ్యత్వాలతో సంఘం బంధం మరింత బలపడుతుందని,సమిష్టిగా అందరూ సంఘం బలోపేతానికి, సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి,బింగి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఉప్పుల దేవరాజ్,వరి లక్ష్మీనారాయణ,మర్రిపల్లి మల్లేశం,ఆకుల శ్రీనివాస్, నామాల శేఖర్,కోశాధికారి రామతీర్థం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్, కార్యదర్శులు చిలుక దేవరాజు,ఇప్పపూల వినోద్, బుట్టి రమేష్,రైకనపాట అంజయ్య,జాయింట్ సెక్రటరీ బోనాల శివ,మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్,చేకూర్తి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# వెర్రిపుంతలు తొక్కుతున్న బతుకమ్మ వేడుకలు

- డీజేలు, సినిమా పాటలతో విచిత్ర డ్యాన్సులు
- వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉన్న బతుకమ్మ పండగ సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగు చేస్తున్నారు
- నగరాల నుండి పల్లెల వరకు ప్రమాధంలో పడిన పూల పండగ
- పాత తరం వృద్దులు, కవులు కళాకారులు, స్పందించి రాబోవు తరాలకు బతుకమ్మ చరిత్రను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది





**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** బతుకమ్మ పండగతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబందం ఉంది. తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు బంతుకమ్మ పండగ ప్రతీక. ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు అత్యంత కోలహలంగా బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం తెలంగాణ ఆడపడచులకు పెద్ద పండగ. బతుకమ్మ పండగ స్త్రీత్వానికి, మాతృత్వానికి, సంతానోత్పత్తికి ప్రతీకగా నిలిచే గౌరీదేవిని పూజించే ప్రత్యేక సంబరం. తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండగ వస్తుందంటేనే చాలు మహిళల, యువతుల హడావిడి, సందడి ప్రారంభమవుతుంది. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంబమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మ వరకు ప్రతి రోజు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి సంప్రదాయబద్దంగా గౌరీదేవిని పాటల రూపంలో స్తుతిస్తు ఆడి పాడి నీటిలో నిమ్మజ్జనం చేస్తారు. కాని ప్రస్తుత పరిస్థితులు దీనికి భిన్నంగా మారాయి. కొంతమంది మార్చేస్తున్నారు కూడా వాళ్లకు అనుగుణంగా పండుగ పద్ధతులను మార్చి బతుకమ్మ పండుగ సాంప్రదాయాలను మట్టి కలుపుతున్నారు.

### కళతప్పుతున్న బతుకమ్మ పండగ

తెలంగాణ కార్తీ కిరీటంలో మకుటమైన బతుకమ్మ పండగ వెర్రిపుంతలు తొక్కుతు కళావిహీనంగా మారుతుంది. రాను రాను బతుకమ్మ పాటలు ఆట కనుమరుగై డీజేలు, సినిమా పాటలతో వెర్రి పుంతలు తొక్కుతుంది. నగరాలతో పాటు గ్రామాలకు సైతం ఈ కొత్త పోకడలు చేరడంతో సంస్కృతి సంప్రదాయాలను ప్రక్కకు నెట్టి సినిమా పాటలు, డీజే సాంగ్స్ తో విచిత్ర డ్యాన్సులు, దాండియా డాన్సులు చేస్తు బతుకమ్మ పండగ ప్రతిష్టకే మచ్చ తెస్తున్నారు. గత వెయ్యి సంవత్సరాల బతుకమ్మ పండగకు ఉన్న పతిష్ట పూర్తిగా ప్రమాధంలో పడడం దురదృష్టకరంగా మారిందని పాత తరం పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బతుకమ్మ పండుగ ఆటపాటల్లో మహిళల మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వాళ్లు తొమ్మిది రోజులు పాటలతో చప్పట్లు కొట్టే పద్ధతి, చెప్పులు లేకుండా కాళ్లతో వేసే స్టెప్పులతో మహిళలకు ఆక్యుప్రెషర్ చికిత్స వాళ్లకు తెలియకుండానే జరిగి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అందుకోసమే గత పది, పదిహేను సంవత్సరాల క్రితం మహిళలు ఎంతో ఆరోగ్యంగా బలంగాఉండేవారు. ప్రస్తుతం బతుకమ్మ పండగలో చోటు చేసుకుంటున్న కొత్త పోకడలపై కవులు, కళాకారులు, పాత తరం వృద్దులు స్పందించి బతుకమ్మ పండగ ప్రాశస్త్యాన్ని, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాబోవుతరాలకు అందించి బతుకమ్మ పండగ ఉనికిని కాపాడాల్సిన అవసరం చాలా ఉంది.

# ఉద్యమం ఉగ్రరూపం

- రాష్ట్ర హోదా ఉద్యమం హింసాత్మకం
- 4గురు మృతి, 30 మందికి గాయాలు




**లేహ్ (ప్రశ్న న్యూస్)** లడఖ్‌కు రాష్ట్ర హోదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ హోదాను డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో లేహ్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనల అనంతరం ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ తమ 15 రోజుల నిరాహార దీక్షను విరమించారు. ఈ హింసాత్మక ఘర్షణల్లో నలుగురు వ్యక్తులు మరణించగా 30 మందికి పైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు.

### - నిరసనలు.. హింసాత్మక ఘటనలు

లడఖ్ అపెక్స్ బాడీ యువజన విభాగం పిలుపు మేరకు లేహ్ లో భారీ ఎత్తున నిరసనలు జరిగాయి సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షకు మద్దతుగా, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి యువత పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు. అయితే నిరసనలు క్రమంగా హింసాత్మకంగా మారాయి. ఆగ్రహించిన నిరసనకారులు లేహ్‌లోని బీజేపీకార్యాలయానికి నిప్పు పెట్టారు. అంతేకాకుండా పోలీసు వాహనాలపై రాళ్లు రువ్వి, అల్లర్లు సృష్టించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు బాష్పవాయువు షెల్స్ ప్రయోగించడంతోపాటు, లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఘర్షణలు మరింత తీవ్రమయ్యాయి.

### - అధికార యంత్రాంగం చర్యలు

శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండటంతో లేహ్ జిల్లా యంత్రాంగం అత్యవసర చర్యలు చేపట్టింది. జిల్లా మేజిస్ట్రేట్ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించే భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లోని సెక్షన్ 163ను విధించారు. ముందుగా అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానని కూడా నిషేధించారు. ఈ చర్యలు ప్రజల ప్రాణాలను, శాంతిభద్రతలను కాపాడటానికి అవసరమని లేహ్ జిల్లా యంత్రాంగం పేర్కొంది.

### - సోనమ్ వాంగ్‌చుక్ స్పందన

నిరసనలు హింసాత్మకంగా మారడంపై సోనమ్ వాంగ్‌చుక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "లేహ్‌లో విధ్వంసం జరిగిందని, అనేక కార్యాలయాలు, పోలీసు వాహనాలు ధ్వంసం చేయబడ్డాయని, వాటికి నిప్పు పెట్టబడ్డాయని నేను చాలా బాధతో తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఇది "యువత ఆగ్రహం, ఒక జెన్-జెడ్ విప్లవం" అని అభివర్ణించిన ఆయన హింసాత్మక ఘటనల నేపథ్యంలో తన నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు.

### - డిమాండ్లు.. తదుపరి చర్యలు


2019లో జమ్మూకశ్మీర్ నుంచి లడఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా వేరు చేసినప్పటి నుంచి లడఖ్ ప్రజలు రాష్ట్ర హోదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్ గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని కల్పిస్తుంది. తద్వారా స్థానిక సంస్కృతి, భూమి, వనరులను పరిరక్షించుకోవచ్చని వారు భావిస్తున్నారు. ఈ డిమాండ్లపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, లడఖ్ ప్రతినిధులు, లడఖ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ సభ్యులతో అక్టోబర్ 6న మరోసారి చర్చలు జరగనున్నాయి.

ఈ చర్చలకు మాజీ ఎంపీ, లడఖ్ అపెక్స్ బాడీ ఛైర్‌పర్సన్ తుప్‌స్తాన్ ఛేవంగ్ నాయకత్వం వహించే అవకాశం ఉంది.

# శిథిలావస్థలో తాటిపల్లి కెనాల్

## ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదం

### -అధికారులు స్పందించాలంటున్న ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు





**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల మండల కేంద్రంలోని తాటిపల్లి గ్రామంలో నిజామాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో పురాతనమైన ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.

తాటిపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు, రైతులు, స్కూల్ వ్యాన్, నిజామాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు , జగిత్యాల వెళ్ళే ప్రయాణికులు ఈ బ్రిడ్జి మీద నుండే వెళ్తూ ఉంటారు.

పురాతన బ్రిడ్జి కావడం, వర్షపు నీరు నిలవడంతో బ్రిడ్జి గుంతలుగా ఏర్పడి రక్షణ గోడలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. తాటిపల్లి బ్రిడ్జి శిథిలావస్థలో ఉండడం, బ్రిడ్జిపై నుంచి ప్రయాణిస్తున్న విద్యార్థులు కాలువలోకి తొంగి చూస్తున్నారని, రక్షణ గోడ లేకపోవడంతో ఇప్పుడు ఏం జరుగుతుందోనని ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అంతే కాకుండా రక్షణ గోడ లేకపోవడంతో ఇప్పటి వరకు ఎన్నో ఆక్సిడెంట్స్ అయ్యాయని, వెహికిల్స్ కెనాల్ లో కూడా పడ్డాయని గ్రామస్తులు చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఉన్నత అధికారులు స్పందించి బ్రిడ్జి మరమ్మతులు చేసి ప్రమాదం జరగకుండా నివారించాలని గ్రామస్తులు, ప్రజలు ,ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

## కోట్ల విలువ చేసే భూమి

# కబ్జా చేసే ప్రయత్నం

### నకిలీ పత్రాలు సృష్టించి ఎన్ ఆర్ఐని బెదిరిస్తున్న వైనం



**నాగారం (ప్రశ్నన్యూస్)** కీసర మండలం రాంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 385లో 1996 సంవత్సరంలో ఎకరం భూమి రజిత కుటుంబ సభ్యులు నగేష్ పట్టేదార్ వద్ద కొనుగోలు చేసారు. కొన్న తరువాత చుట్టూ ప్రహరి గోడ, వాచ్ మెన్ ఉండడానికి ఒక చిన్న రేకుల రూమ్ నిర్మించారు.ఇన్ని సంవత్సరాలు ఉద్యోగ రిత్యా విదేశాల్లో ఉండడం వల్ల ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు ఇప్పుడు ఆ భూమి విలువ కోట్లకు పెరగడంతో దానిపై కబ్జా దారుల కన్ను పడింది ఇదే అదునుగా భావించి నకిలీ పత్రాలు సృష్టించిన సుబ్బారెడ్డి తన అనుచరులతో ప్రహరి



గోడను కూల్చి వాచ్ మెన్ కోసం నిర్మించిన షెడ్డును ధ్వంసం చేసి అర్ధరాత్రి గూండాలతో తమను బయ్యాందోళనలకు గురించేస్తున్నాడని అన్నారు. 1996సంవత్సరంలో తమకు భూమి విక్రయించిన కుటుంబ సభ్యులతో కీసర పోలీసుల వద్దకు వెళ్లి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను చూపించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. తమకు న్యాయం జరిగేవరకు కోర్టు ద్వారా పోరాడుతామని ఆమె తెలిపారు. కష్టపడి సంపాదించి కొన్న స్థలంపై కబ్జాందరులు నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి మాభూమి ని గుంజుకోవాలని చూడడం అన్యాయం. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇకపై ఎవ్వరికి అన్యాయం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను, తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

# లోకేశ్ నాయకత్వం భేష్

### - ఏపీ విద్యా విధానాన్ని పొగిడిన ప్రపంచ బ్యాంకు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయని ప్రపంచ బ్యాంకు ప్రశంసించింది. రాష్ట్రంలో అమలవుతున్న 'సాల్ట్' వంటి కార్యక్రమాలు కేవలం దేశానికే కాకుండా, మొత్తం దక్షిణాసియాకే ఆదర్శంగా నిలుస్తున్నాయని కితాబిచ్చింది. ఈ మేరకు బుధవారం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం సమావేశమై తమ అభినందనలు తెలియజేసింది. మంత్రి లోకేశ్‌తో జరిగిన ఈ సమావేశంలో, రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా పాల్ ల్యాబ్‌లు, గ్యారెంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ %ఊ% న్యూమరసీ, పాఠశాల నాయకత్వ శిక్షణ వంటివి ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయని మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ నాయకత్వాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ ప్రశంసలపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంలో పాల్ ల్యాబ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థుల్లోని లోపాలను గుర్తించి, వారికి ప్రత్యేకంగా సహాయం అందించడం సులభమవుతుందని తెలిపారు. "గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ సాధించి, ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచానికే దిక్సూచిగా నిలబెడతామని" ఆయన ధీమా వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై, భాగస్వామ్యంపై చర్చించేందుకు త్వరలోనే మరోసారి సమావేశమవుతామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సాల్ట్-సమగ్ర శిక్ష ద్వారా జరుగుతున్న కృషిని కొనియాడుతూ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఎస్పీడీ బి. శ్రీనివాసరావుతో పాటు ప్రపంచ బ్యాంకు బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు క్రిస్టెల్ కౌమే, సౌమ్య బజాజ్, యిన్ విన్ ఖైన్, ప్రియాంక సాహూ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ను ఆ రెండు దేశాలతో కలిపి చూడకూడదు

### - ఫిన్లాండ్ అధ్యక్షుడి మద్దతు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతదేశాన్ని రష్యా, చైనా దేశాలతో కలిపి చూడరాదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలగ్జాండర్ స్టబ్ అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీ ఒక సూపర్ పవర్‌గా ఎదుగుతోందని, ఈ దేశంతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. బ్లూమ్‌బర్గ్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో భాగంగా, భారత్, రష్యా, చైనా మధ్య స్నేహం పెరగుతున్నదనే ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. ఐరోపా సమాఖ్యకు భారత్ అత్యంత సన్నిహిత దేశమని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో కూడా భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. అందువల్లనే ఆ దేశాన్ని చైనా, రష్యాతో కలిపి చూడకూడదని పశ్చిమ దేశాలకు ఆయన సూచించారు. భారతదేశం ఎదుగుతున్న మహాశక్తి అని, జనాభా, ఆర్థిక వ్యవస్థ రెండూ కలిసి రావటం సానుకూల అంశమని వ్యాఖ్యానించారు. పశ్చిమ దేశాలు భారత్‌తో సఖ్యతగా ఉంటూ, కలిసి పనిచేయడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు. అదే సమయంలో చైనా, రష్యా దేశాలకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని అలగ్జాండర్ పేర్కొన్నారు. 1990 వరకు రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలు సమానంగా ఉండగా, ప్రస్తుతం చైనా పది రెట్లు పెద్దదని తెలిపారు. గ్యాస్, చమురు, సాంకేతిక పరిజ్ఞానం వంటి వాటి మార్పిడితో రష్యాను యుద్ధాలు చేసేంతగా చైనా బలపరిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ రెండు దేశాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. గతంలో కూడా అలగ్జాండర్ భారత్‌కు మద్దతుగా ప్రకటనలు చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588